జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 233 | హైదరాబాద్, జూన్ 13 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# 'రియల్' డబుల్..

## రిజిస్ట్రేషన్ల ఆదాయంలో తెలంగాణ నెంబర్-1

హైదరాబాద్, : రియల్ ఆదాయ వృద్ధిలో తెలంగాణ నంబర్ 1గా నిలుస్తోంది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ఆదాయంలో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ చోటు సాధించింది. 2021తో పోలిస్తే 2022లో స్టాంపు డ్యూటీలు, రిజిస్ట్రేషన్ల చార్జీల వసూళ్లలో 136శాతం వృద్ధి రేటుతో దూసుకుపోయింది. జాతీయ సగటుకంటే తెలంగాణ వృద్ధి సగటు నాలుగు రెట్లు ఎక్కువగా నమోదు చేసుకుంది. దేశంలోని 27రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంతో పోలిస్తే స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీల రూపంలో వచ్చిన ఆదాయంలో తెలంగాణ ముందు వరుసలో నిల్చింది. దేశంలోని 27రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో 2021లో రూ.1,27,754 కోట్ల స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీల రుసుముల ఆదాయం 2022లో 84శాతం వృద్ధితో రూ.1,71,150 కోట్లకు పెరిగింది. ఇందులో తెలంగాణ 136శాతం వృద్ధిరేటుతో తొలి స్థానం కైవసం చేసుకుంది. 2021లో రూ.5243 కోట్ల రాబడి నుంచి 2022లో రూ.12,372 కోట్లకు ఎదిగింది. ప్రతికూలతలను అధిగమిస్తూ తెలంగాణ రియల్ రంగం వృద్ధికి చేరువవుతున్నది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు 152శాతం పెరిగాయి. మే నెలలో 6301గా నమోదుకాగా, ఏప్రిల్‌కంటే 17.6శాతం పెరుగుదల సొంతమైంది. ఇండ్ల ధరలను గమనిస్తే రూ.25 లక్షలు రూ.50 లక్షల శ్రేణిలో ఎక్కువ ఆదరణ కనిపిస్తోంది. మే నెలలో ఈ ధరల్లోని నివాస గృహాలు 55శాతంగా అమ్ముడయ్యాయి. రూ.25 లక్షల్లోపు ఇండ్లకు డిమాండ్ 18శాతం పడిపోయింది. రూ.50 లక్షల పైబడిన ఇండ్ల విక్రయాల్లో 27శాతం పెరిగింది. ఇలా హైదరాబాద్‌లో మే 2021లో 13శాతం ఉండగా, మే 2022కు 11శాతంగా, మేడ్చల్ మల్కాజ్‌గిరి గతేడాది 38శాతం నుంచి ఈ ఏడాది 51శాతానికి, సంగారెడ్డి గతేడాది 5శాతం నుంచి ఈ ఏడాది 3శాతంగా నమోదయ్యాయి. గడచిన రెండేళ్లుగా రాష్ట్రంలో భూములకు భూమ్ వస్తోంది. రాష్ట్రంలో ఏ మూల చూసినా హైదరాబాద్ తరహా ధరలతో రియల్ రంగం కళకళలాడుతోంది. మౌలిక వసతుల కల్పనలో అద్భుత విజయం సొంతం చేసుకోవడంతో హైదరాబాద్‌తోపాటు ద్వితీయ శ్రేణి నగరాలు, జిల్లా కేంద్రాలు, పట్టణాలు, మునిసిపాలిటీలలో రియల్ రంగంలోకి లక్షల కోట్లను పారిస్తున్నాయి. రాష్ట్రమంతటా ఇరిగేషన్ ప్రాజెక్టుల రాకతో పడావు భూములన్నీ వ్యవసాయ భూములుగా రూపాంతరం చెందగా, హైదరాబాద్ చుట్టూ ఉన్న శివారు జిల్లాల్లో రియల్ ఎస్టేట్ సుభిక్షంగా వర్ధిల్లుతున్నది. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రాజెక్టుల రాకతోపాటు, ప్రైవేటు రంగంలో పెద్దపెద్ద సంస్థలు పెట్టుబడులు పెడుతుండటం కూడా తెలంగాణకు కలిసి వస్తున్నది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ జరిగిన అభివృద్ధి ఇప్పుడు తెలంగాణలోని సగభాగంలో జరుగుతోంది. రీజినల్ రింగ్‌రోడ్డు భూ సేకరణ కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో సగానికి పైగా (మిగతా 2లో..)

# రూ.24 వేల కోట్ల పెట్టుబడులతో వస్తున్న అమోలెడ్



హైదరాబాద్, :తెలంగాణకు మరో భారీ పరిశ్రమ రానుంది. స్మార్ట్‌టీవీలు, మొబైల్‌ఫోన్లకు అత్యంత ఆధునికమైన డిస్‌ప్లేలను తయారు చేసే సంస్థ ఇండియాలోనే అతి పెద్ద పరిశ్రమను హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఒకటిగా ఉన్న రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ (ఎలెస్ట్) డిస్‌ప్లే ఫ్యాబ్రికేషన్ తయారీ యూనిట్‌ని తెలంగాణలో స్థాపించనుంది. ఇందు కోసం ఏకంగా రూ.24,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఈ సెక్టార్‌లో ఇండియాలో ఇదే మొదటి యూనిట్‌గా రూపుదిద్దుకోబో తుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. అమోల్డ్ డిస్‌ప్లే యూనిట్ స్థాపన విషయాలను మంత్రి కేటీఆర్ ట్విటర్ ద్వారా తెలియజేశారు. ఇప్పటి వరకు జపాన్, కొరియా, తైవాన్ దేశాలకు సాధ్యమైన అరుదైన ఫీట్ ఇకపై ఇండియాలోనూ చోటు చేసుకోబోతుందని, దానికి తెలంగాణ వేదిక అవుతుందంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ రాకతో టీవీలు, ట్యాబ్స్, స్మార్ట్‌ఫోన్ల తయారీకి అవసరమైన ఎకో సిస్టమ్ తెలంగాణలో తయారవుతుం దన్నారు మంత్రి కేటీఆర్.

# రాష్ట్రపతి అభ్యర్థిపై ఏకాభిప్రాయ సాధనలో నడ్డా, రాజ్‌నాథ్



న్యూఢిల్లీ: రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికకోసం అధికార, విపక్ష పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. యుపిఏ, యుపిఏ యేతర పక్షాలతో చర్చలు జరిపే బాధ్యతను భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి రాజనాథ్ సింగ్‌కు ఎన్‌డీఏ అప్పగించింది. జూన్ 15 తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీతో పాటు యూపిఏ అనుకూల పార్టీలు, తటస్థంగా ఉన్న పార్టీల నేతలతో నడ్డా, రాజ్‌నాథ్ చర్చలు జరుపుతారు. మరో వైపు రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక కోసం, భావసారూప్య పార్టీలతో చర్చల కోసం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాజ్యసభలో విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేను ఎంపిక చేశారు. ఆయనకే సమన్వయ బాధ్యతలు కూడా అప్పగించారు. అటు రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక కోసం 22 మంది విపక్ష నేతలకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ లేఖలు రాశారు. జూన్ 15న ఢిల్లీ కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై మమతా నేతృత్వంలో వీరంతా సమావేశమై చర్చిస్తారు. ఎన్డీయే తరపున రాష్ట్రపతి అభ్యర్థి ఎవరనే విషయంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది.

# తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీ..



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీ జరిగింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సోమేశ్ కుమార్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ అయిన వారిలో నల్గొండ కలెక్టర్‌గా రాహుల్ శర్మ, సంగారెడ్డి కలెక్టర్‌గా ఎ. శరత్.. గద్వాల జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా ప్రశాంత్‌జీవన్ పాటిల్, పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్‌గా హనుమంతరావు, ఉట్నూరు ఐటీడీఏ పీవోగా వరుణ్‌రెడ్డి, ఏటూరునాగారం ఐటీడీఏ పీవోగా అంకిత్ బదిలీ అయ్యారు. (మిగతా 2లో..)

# మావోయిస్ట్ సానుభూతి పరుల అరెస్ట్



(వివరాలు 2లో..)



## నేటి నుండి పాఠశాలలు ప్రారంభం

**సబితా ఇంద్రారెడ్డి**

వేసవి సెలవుల అనంతరం తెలంగాణలో నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. పాఠశాలల

# ఆసుపత్రిలో చేరిన సోనియా



ఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఢిల్లీలోని గంగారామ్ హాస్పిటల్ చేరారు. ఇటీవల ఆమె కోవిడ్ బారిన పడ్డారు. ప్రస్తుతం సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సింగ్ సూర్జేవాలా తెలిపారు. వాస్తవానికి సోనియా నేషనల్ హెరాల్డ్ అవినీతి కేసులో ఈ నెల 8న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఎదుట విచారణకు హాజరు కావాల్సింది. అయితే కోవిడ్ కారణంగా ఆమె హాజరు కాలేకపోతున్నారని కాంగ్రెస్ ఇటీవలే ప్రకటించింది. ఇదే కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ నెల 2న ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ఈ మేరకు ఈడీ సమన్లు పంపింది. అయితే రాహుల్ విదేశీ పర్యటనలో ఉన్నారని ఈ నెల 13న హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. రాహుల్ ఈడీ ఎదుట హాజరౌతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సత్యాగ్రహం చేయాలని పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీకి నేషనల్ హెరాల్డ్ పత్రిక బకాయి ఉన్న 90.25 కోట్ల రూపాయలను వసూలు చేసుకునే హక్కును పొందేందుకు కేవలం 50 లక్షల రూపాయల చెల్లింపుతో యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నేరపూరితమైన కుట్ర పన్నారని ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి గతంలో ఆరోపించారు. సోనియా, రాహుల్ నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని ఆయాచితంగా పొందారని కూడా స్వామి గతంలో ఆరోపించారు.

# జూబ్లీహిల్స్ గ్యాంగ్‌రేప్ కేసు.. సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ మైనర్ బాలిక గ్యాంగ్‌రేప్ కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఇప్పటికే ఐదుగురు మైనర్లతో పాటు ఏ1 సాదుద్దీన్‌ను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు.. వారిని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మైనర్లను అమ్నేషియా పబ్, కాన్సూ బేకరి ప్రాంతాలకు తీసుకువెళ్లి సీన్ రీకన్?స్ట్రక్షన్ చేశారు. అలాగే జూబ్లీహిల్స్ రోడ్ 36, 44లను పరిశీలించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సాదుద్దీన్ కస్టడీ ఇవాళ్టితో ముగినుండగా.. పోలీసులు మరికొద్దిసేపట్లో అతన్ని న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచనున్నారు. ఈ నెల 10న సాదుద్దీన్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. గ్యాంగ్ రేప్ కేసుకు సంబంధించి ప్రశ్నిస్తున్నారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం పోలీసులు మైనర్లను జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరించగా.. సాయంత్రం 5 గంటల వరకు ప్రశ్నించనున్నారు. కస్టడీలో సాదుద్దీన్ వివరాల ఆధారంగా పోలీసులు మైనర్లను ప్రశ్నిస్తున్నారు.





# కేసీఆర్ పాలన దిక్కుమాలిన పాలన: వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల





బోనకల్, జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర 92 వ రోజు ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం లో కొనసాగింది. మధిర మండలం మాడుపల్లి ,బయ్యారం రైల్వే క్రాస్ మీదుగా బోనకల్ మండలం మోటమర్రి, రాయన్నపెట, ఆళ్లపాడు గ్రామాల మీదుగా పాదయాత్ర చేసి గ్రామ ప్రజలను కలుసుకున్నారు. అడుగడుగునా ప్రజలు షర్మిలకి ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను షర్మిలకి వివరించారు. వ్యవసాయం లో గిట్టుబాటు లేదని తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు అందడం లేదని,దరఖాస్తు చేసుకుని మూడెళ్ళయినా కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని వృద్దులు షర్మిల దృష్టికి తీసుకు వచ్చారు. రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని బ్యాంకుల్లో తీసుకున్న రుణానికి రెండింతలు వడ్డీ తో కట్టాలని బ్యాంకులు వేదిస్తున్నట్లు ప్రజలు తమ సమస్యలను షర్మిల కి చెప్పారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికారం లోకి వస్తె వైఎస్సార్ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని... సంక్షేమ తెలంగాణ అంటే ఏంటో తాము చూపిస్తామని హామీ ఇచ్చారు.మరోవైపు సీఎం కేసీఆర్ పై ..కేసీఆర్ 8 ఏళ్ల పరిపాలన పై షర్మిల ఘాటుగా స్పందించారు.వైఎస్సార్ 5 ఏళ్లు మాత్రమే సీఎం గా ఉన్నారు. ఆయన పథకాలు,ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు.వైఎస్సార్ తర్వాత వచ్చిన నాయకులకు అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదు.కేసీఆర్ కు రెండు సార్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే ఏం చేశారు.ఏ రకంగా అయినా ప్రజలను ఆదుకున్నారా,టీఆరెఎస్ పార్టీ నేతలు వాళ్ళ వ్యాపారాలు తప్పా ఎవరు బాగుపడలేదు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయం పై అన్ని పథకాలు పెట్టి 5 వేలు ఇచ్చే రైతు బందు ఇస్తున్నారు.5 వేలు రైతు బందు ఇస్తే రైతులు కోటీశ్వరులు అవుతారా, ఈ సీఎం కి అసలు మద్దతు ధర అంటే ఏంటో కూడా తెలియదు. కేసీఆర్ పాలన ఒక దిక్కుమాలిన పాలన. పంట నష్టం జరిగితే పరిహారం ఇవ్వలేని దిక్కుమాలిన పాలన కేసీఆర్ ది. రైతు 60 ఏళ్ల లోపు చనిపోతే రైతు భీమా ఇస్తారట అంటే రైతులను 60 ఏళ్లలో చనిపోవాలని మీరే రైతు నుదుటిన మరణ శాసనం రాస్తారా,దేశానికి విత్తనాలు సరఫార చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఇప్పుడు వడ్లే కొనడం లేదని,రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. రైతులనే కాదు..తెలంగాణ లో అన్ని వర్గాలను కేసీఆర్ మోసం చేశారు.వడ్డీలేని రుణాలు అని చెప్పి మహిళలను మోసం చేశారు.కేజీ టూ పీజీ అని చెప్పి విద్యార్థులను మోసం చేశారు.ఇంటికో ఉద్యోగము అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు.నిరుద్యోగ భృతి అని మోసం చేశారు.ఉచిత ఎరువులు అని మోసం చేశారు.57 ఏళ్లకే పెన్షన్ అని వృద్ధులను మోసం చేశారు.మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి .మోస పూరిత హామీలతో కేసీఆర్ మీ ముందుకు వస్తున్నాడు.ఈ సారి దళితబందుకు తోడుగా ఎస్టీ బందు అంటారు. 516 వేల కోట్ల మిగులు బడ్జెట్ లో రాష్ట్రాన్ని 4 లక్షల కోట్ల అప్పు చేశారు. ఉద్యమ కారుడు కదా అని తెలంగాణ ను చేతిలో పెడితే అప్పుల తెలంగాణ గా మార్చారు. మంచోడు అనుకుంటే మంచం కోళ్లు ఎత్తుకు పోయే రకం లా కేసీఆర్ తయారయ్యారు.కేసీఆర్ ను ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం అమ్ముడు పోయింది.పశువుల్లా ప్రతిపక్ష నేతలు అమ్ముడు పోయారు. ప్రజల పక్షాన నిలబడేందుకు పార్టీ పెట్టాం.వైఎస్సార్ బిడ్డ గా హామీ ఇస్తున్న పెద్దాయన మాట నిలబెడతా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేద్దాం. మహిళ పేరు మీద ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు ఇస్తా. పోడు భూముల్లో పట్టాల అందరికీ ఇస్తా.. ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీయంబర్స్ మెంట్ పథకాలకు పెద్దపీట వేస్తా, మాట తప్పని మడమ తిప్పని వైఎస్సార్ బిడ్డ గా మాట ఇస్తున్న.ఆశీర్వదిస్తే వైఎస్సార్ సంక్షేమ తెలంగాణ ను తీసుకు వస్తా అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజక వర్గ కో ఆర్డినేటర్ కిషోర్ కుమార్ దొంతమాల,ఉమ్మడి ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ గడిపెల్లి కవిత, అధికార ప్రతినిదులు పిట్ట రాం రెడ్డి,సత్యవతి,ప్రచార కమిటీ అధ్యక్షుడు నీలం రమేష్,బోనకల్ మండల అధ్యక్షుడు జ్ఞానెష్, మైనార్టీ నాయకులు మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ శోభాయాత్ర.. పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి



ఛత్రపతి శివాజీ శోభాయాత్ర పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక అమర్ నగర్ చౌరస్తాలో శోభాయాత్రను పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ధర్మ సంస్థాపనార్థం శివాజీ మహారాజ్ సామ్రాజ్యాన్ని స్థాపించారన్నారు.పట్టాభిషేకం జరిగిన రోజును పురస్కరించుకుని చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ కార్పొరేషన్? మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేష్, రాజేష్, సతీష్, పిన్నింటి రాజుతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం కోసం ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వేసవి సెలవులు పొడిగింపు లేదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65లక్షల మంది పిల్లలకు మంత్రి స్వాగతం పలికారు. 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో భాగంగా 9వేల పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు జరుగుతాయని వెల్లడించారు.

ఆంగ్ల మాధ్యమంలో బోధన

ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని మంత్రి తెలిపారు. ఒకటి నుంచి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని వెల్లడించారు. అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.

# మావోయిస్ట్ సానుభూతి పరుల అరెస్ట్

### అందులో ముగ్గురు కొరియర్లు కాగా.. ముగ్గురు దళంలో చేరేందుకు వెళ్తున్నావారు: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

ఆసిఫాబాద్ జిల్లా, జూన్ 12 , ప్రజాపాలన, ప్రతినిధి : కేబీ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పరిధిలోని బెజ్జూర్ మండలం కుష్ణ పెల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలో ఆరుగురు మావోయిస్టు సానుభూతిపరులు పట్టుబడ్డారని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ తెలిపారు. ఆదివారం కాగజ్ నగర్ టౌన్ (బి) పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ మాట్లాడుతూ బెజ్జూర్ మండలం కుశ్న పల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలో ఆరుగురు మావోయిస్ట సానుభూతిపరులు పట్టుబడ్డాడని, అందులో ముగ్గురు కొరియర్లు, ముగ్గురు దళంలో చేరేందుకు వెళు _న్నారని అన్నారు. వారి వద్ద నుండి 53 డిటోనేటర్లు, 27 జిలెటిన్ స్టిక్స్, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్ట లలో బెజ్జూర్ మండలం మురళిగుడా కు చెందిన మాడే హనుమంతు కు 1987నుండి,మావోయిస్టులతో సంబంధాలున్నాయని, అతని ఇంటికి మావోయిస్టులు వచ్చి వెళ్తారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారిని గుర్తించి దళంలో చేరేట్టు ప్రోత్సహించాలని మావోయిస్టులు సూచించినట్టు తెల్సిందని, కొత్తగా ముగ్గురిని దళంలోకి చేర్చేందుకు ఆదివారం బయలుదేరి వెళ్తుండగా బెజ్జూర్ సిఐ బుద్దే స్వామి, ఎస్సై వెంకటేశ్వర్లు, వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ



కరుణాకర్, కౌటాల సీఐ బుద్దేస్వామి, బెజ్జూర్ ఎస్సై వెంకటేశ్వర్లును అభినందించారు. ప్రెస్ మీట్ లో స్థానిక సీఐ రవీందర్, ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజ్యలక్ష్మి, దహెగాం ఎస్ఐ సనత్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొదలైన ఎన్నికల కసరత్తు ..!

### క్షేత్రస్థాయిలో నేతల పనితీరుపై తెదేపా అధిష్ఠానం కన్ను..

అమరావతి, : తెలుగుదేశం పార్టీ ఎన్నికల కసరత్తును ఇప్పటికే మొదలుపెట్టింది. సార్వత్రిక ఎన్నికలకు మరో రెండేళ్ల గడువు ఉన్నప్పటికీ ముందస్తు ఆలోచనతో సమగ్ర ప్రణాళికలను రచిస్తూ నియోజకవర్గాల్లో పాగా వేసేందుకు వ్యూహరచన చేస్తోంది. మహానాడు సక్సెస్ జోష్ను, ఊపును ఏమాత్రం చేజారనీయకుండా పకడ్బందీ వ్యూహాలు రూపొందించి బలమైన ప్రణాళికతో నేతలను ముందుకు నడిపిస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నేతలు నిత్యం ప్రజల్లో ఉండేలా అధినేత చంద్రబాబు దిశానిర్దేశం చేస్తూ అవసరమైన సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇస్తున్నారు. నిత్యం ఏదోఒక కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నేతలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గాల్లో ముఖ్యనేతల పనితీరుపై అధిష్ఠానం కన్నేసింది. అధికారానికి దూరమై మూడేళ్లు కావొస్తున్నా.. ఇంకా గడపదాటని నేతలకు పరోక్షంగా సంకేతాలను పంపిస్తున్నారు. పార్టీ జయాపజయాలు, బలాబలాలను పక్కకు పెడితే అసలు నియోజకవర్గస్థాయి నేతలు పార్టీకి ఎలాంటి సేవలు అందిస్తున్నారు. ప్రజలతో కలిసి నడుస్తున్నారా? అన్న అంశాలపై రహస్య సర్వేలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ నేతల పనితీరు, వారి కదలికలు, గ్రూప్ విభేదాలను సేకరించేందుకు ప్రత్యేక టీమ్లను అధిష్ఠానం ఏర్పాటు చేసినట్లుగా స్పష్టమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పలు కార్యక్రమాల నిర్వాహణకు అధిష్ఠానం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాల్లో నేతలు ఎంత వరకు పాల్గొన్నారు, ఎవరెవరు దూరంగా ఉన్నారన్న అంశాలపై సమగ్ర సమాచారాన్ని పార్టీ బృందాలు సేకరించాయి. నియోజకవర్గాలను వదిలి పార్టీ కేంద్ర కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసే నేతలకు ఇటీవల ఆ పార్టీ అధినేత చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. నియోజకవర్గాల్లో ఉండకుండా పార్టీ కార్యాలయం చుట్టూ తిరగడమంటని పలువురు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే సమయంలో పార్టీ విభేధాలు రచ్చకెక్కుతున్న నియోజకవర్గాలపై కూడా అధిష్ఠానం సీరియస్ దృష్టి పెట్టింది. ఎక్కడైతే విభేధాలు ఉన్నాయో ఆయా నియోజకవర్గాల నేతలతో పాటు పార్లమెంట్ ఇంఛార్జ్లను పిలిపించి పార్టీ కార్యాలయంలో చంద్రబాబు వరుస సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. రచ్చకెక్కితే చర్యలు తప్పవన్న హెచ్చరికలను జారీ చేయడమే కాకుండా కేడర్ను నిరుత్సాహానికి గురిచేసి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే వేటు తప్పదన్న సంకేతాలను కూడా నేరుగా ఇచ్చారు. మరోవైపు నియోజకవర్గాల్లో ఏదో చుట్టపుచూపుగా పర్యటించే నేతలకు కూడా సీరియస్ వార్నింగ్లు ఇస్తున్నారు. నియోజకవర్గాల్లో పర్యటించేంత తీరిక లేకుంటే వేరొకరికి బాధ్యతలు అప్పగిస్తామన్న హెచ్చరికలు కూడా అధినేత జారీ చేస్తున్నారు. మార్పు రాకుంటే ఎవరిని ఉపేక్షించేది లేదని సమయాన్ని వృధా చేస్తే పరిణామాలు సీరియస్గా ఉంటాయని వార్నింగ్ ఇస్తున్నారు. ఇప్పటికే తాజాగా జరిగిన సమీక్షలో నెల రోజుల్లో నేతల పనితీరు మారాలని మార్పు రానిపక్షంలో తాను ఏం చేయాలో చూపిస్తానని నేతలకు స్పష్టం చేశారు. ఇదే సమయంలో పార్టీ కేడర్తో పాటు దిగువస్థాయి నేతలతో ముఖ్యనేతల సంబంధాలు ఎలా ఉన్నాయన్న అంశంపై కూడా అధిష్ఠానం ఆరా తీస్తోంది. గతంలోని మూస విధానాలకు స్వస్తి పలికిన తెదేపా అధిష్ఠానం కొత్త కార్యాచరణతో ముందుకు వెళ్తూ నియోజకవర్గాలపై ఒక కన్ను వేసింది. పార్టీ రహస్య బృందాలు సాధారణ వ్యక్తుల్లా గ్రామాలు, నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సేకరించిన వివరాలతో సమగ్ర నివేదికలను నేరుగా అధినేత చంద్రబాబుకే ఈ టీమ్లు అందిస్తున్నాయి. నేతలతో జరుగుతున్న సమీక్షల్లో సైతం చంద్రబాబు పార్టీ తరుపున చేస్తున్న సర్వేలపై, తనకు అందిన నివేదికలపై కూడా నేతలకు కొన్ని హింట్లు ఇస్తున్నారు. పనితీరు మార్చుకోవాలని సూచిస్తూనే మరోవైపు కొంత కఠినంగానే వ్యవహరిస్తున్నారు.

## వలస బతుకులు

ఈ నేలమీదొట్టు
తాగే నీటిమీదొట్టు
ఉన్నఊళ్ళో కూలి దొరక్క
బతికే అవకాశాల్లేక
పట్టణాలకు
పక్క రాష్ట్రాలకు
వలసెల్లిపోతున్నారు.
పట్టణాల్లో
ప్రక్కరాష్ట్రాల్లో జనం
అక్కడాళ్లూ బతకలేకేనేమో
పొరుగుదేశాలకి పరిగెడుతున్నారు.
ఉన్నఊర్లో
పాసిపనులు చెయ్యలేక
పొరుగుదేశాలెల్లి
చీపురు పట్టుకు తుడుస్తున్నారు.
ఇప్పుడు భాదలకేం కానీ
కరోనాకాలం లో చూడాలి.
ఇక్కడే ఉండి ఏదన్నా తిందామంటే
హొటళ్లు బందు
చేసుకొనే పనులు బందు
వాళ్ళూరెల్లిపోదామంటే
అన్ని దారులు బందు
చేతికి సంచి తగిలిచ్చుకొని
బుజాన్ని బుడ్డోడిని ఎత్తుకుని
నెత్తిమీద మూటెట్టుకొని
కాళ్లకు చెప్పులు లేక
బొబ్బలెక్కి పగిలిన పాదాల
పడిన రక్తపు మరకలు
నేటికి రోడ్లపై చెరిగిపోలేదు.
ఇది నిజం
ఇదే మన భారతం.
ఇదే నేటి భారతం.
ఇదే మన మేటి భారతం

**బంగారు వి బి ఆచార్యులు**
**98495 79569**

# 'రియల్' డబుల్..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లో ఇప్పుడు రియల్ రంగం జోరుమీద సాగుతోంది. ఇండస్ట్రీయల్ పార్కులు, ఏరోస్పేస్ రంగం, సెజ్లు, నిమ్జ్, ఫ్యాబ్ సిటీ, ఫార్మాసిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు వంటివి విస్తరింగా, వరంగల్ లాంటి నగరాల్లో ఐటీ పరిశ్రమ వేళ్లానుకుంటోంది.ఆస్పత్రులు, విద్యాసంస్థలు, ఐటీ హబ్లు, ఆకాశహర్మ్యాలు, అంతర్జాతీయ ఐటీ సెంటర్లు, ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీ లు, సూపర్ మార్కెట్లు, మాల్స్, మల్టి ప్లెక్సులు ఇలా శివారు ప్రాంతాలను చుట్టేస్తున్నాయి. నగరంలోనే కాకుండా చుట్టూ శివార్లలో మౌలిక వసతులు మెరుగుపడి, సోషల్ ఇన్ఫ్రా అందుబాటులోకి రావడంతో రియల్ రంగానికి మంచిరోజులొచ్చాయి. దేశంలోని ఇతర నగరాలకంటే హైదరాబాద్, దాని చుట్టు పక్కలి ప్రాంతాలు ఈ ట్రెండ్కు మజిలీగా మారాయి. నగరంలో భూములు అందుబాటులో లేకపోవడంతో నిర్మాణదారులు ఎక్కువగా శివార్లవైపు దృష్టి సారించారు. ఎకరాల విస్తీర్ణాల్లో గేటెడ్ కమ్యూనిటీలు ఎక్కువగా చేపడుతున్నారు. కొవిడ్తో వచ్చిన మార్పులతో ఇంటి నుంచే పనితో శివార్లకు డిమాండ్ పెరిగింది. ఔటర్ చుట్టూ, ఔటర్ వెలుపల రియల్ రంగం విస్తరించగా, అన్ని జిల్లా కేంద్రాల్లో ఊహించని స్థాయికి చేరింది.59శాతం శివార్లలో ఇండ్లకు డిమాండ్ ఉందని ఒక సర్వేలో వెల్లడైంది. 59శాతం మంది డబుల్ బెడ్రూం ఇండ్లకు మొగ్గ చూపుతున్నారని తేలింది. 17శాతం మంది మూడు పడక గదుల ఇండ్లకు ప్రాధాన్యత నిస్తున్నారని గుర్తించారు. కొవిడ్ అనంతర పరిస్థితులతో తెలంగాణలో రియల్ రంగం ఊపందుకుంటోంది. ఇండ్లు, ప్రాజెక్టులు, ఆఫీస్ స్పేస్, భూముల లే అవుట్లలో అగ్రగామిగా ఎదుగొందుతోంది. అనేక దిగ్గజ సంస్థలు తమ సర్వేల్లో హైదరాబాద్ ఖ్యాతి, దశ, అభివృద్ధి ఫలాలను నివేదికల రూపంలో పేర్కొంటూ కీలక అంశాలు వెల్లడించాయి. ఇండ్ల అమ్మకాలు, అప్పులు లేకుండా పెట్టుబడులు, రియల్ రంగంలో పరపతిలో ఇప్పుడు తెలంగాణ%ా% ప్రత్యేకంగా హైదరాబాద్ దేశంలోనే ఎవరికీ అందనంత ఎత్తులో ఉందనేది అనేక సర్వేలు అభిప్రాయపడ్డాయి. తమ నివేదికల్లో హైదరాబాద్ ప్రత్యేకతను ప్రస్తావించాయి. కరోనా దెబ్బకు దేశంలోని ప్రముఖ రియల్ సంస్థలు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ తెలంగాణలో



పెద్దగా ఈ పరిస్థితి తలెత్తలేదు. ఇండ్ల అమ్మకాల్లో ప్రధానంగా హైదరాబాద్ దూసుకుపోతున్నది. దేశంలోని 8 ప్రధాన మెట్రో నగరాల్లో హైదరాబాద్ ముందువరుసలో నిలుస్తోంది. కూకట్పల్లి, నిజాంపేట్లలో రూ.50 లక్షల లోపు ఇండ్లకు డిమాండ్ ఉండగా, కొండాపూర్, మియాపూర్, కొంపల్లిలలో రూ.1కోటి వరకు విలువ ఉన్న ఇండ్లకు డిమాండ్ కనిపిస్తోంది. శివారు ప్రాంతాల్లో కూడా వెంచర్లకు మధ్యతరగతి ప్రజల నుంచి స్పందన కనిపిస్తున్నది. సాధారణ, దిగువ మధ్య తరగతి ప్రజలు ఔటర్ వెలుపల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతుండగా, గ్రామీణ ప్రాంతాల్లో కూడా భారీ ప్రాజెక్టులు వెలుగులోకి వస్తున్నాయి. ఔటర్కు 50కిలోమీటర్ల వరకు కూడా రహదారుల వెంట గేటెడ్ కమ్యూనిటీలు విస్తరిస్తున్నాయి. ఒక్కో ఇళ్లు రూ.25 నుంచి రూ.50 లక్షల వరకు లభిస్తోంది. హైదరాబాద్ చట్టూ పెరిగిన రవాణా సౌకర్యాలు, కాస్మోపాలిటన్ కల్చర్, మెట్రో, జాతీయ రహదారుల విస్తరణ, ఐటీ కారిడార్లు ఇప్పుడు ఆకర్షణీయంగా మారి దేశంలోనే తెలంగాణ ఇండ్ల విక్రయాల్లో ముందువరుసలో నిలబడుతోంది. అప్పులు తగ్గి, పెట్టుబడులు పెరిగి తెలంగాణ రియల్ రంగానికి పరపతి పెరిగింది. అయితే రాష్ట్రంలో మాత్రం ఇందుకు భిన్నంగా రుణ మొత్తాలు తగ్గినప్పటికీ రుణ పరపతి భారీగా పెరిగిందని పలు సంస్థలు సర్వేల్లో పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో భారీ వెంచర్లు పెరుగుతున్నాయని ఈ నివేదికలు పేర్కొన్నాయి.

# విద్యుత్ వ్యవస్థలో ప్రతి చర్య ప్రజలకోసమే..

## బీఈఈ సహకారంతో ఏపీ ఇంధన శాఖ ప్రణాళిక



అమరావతి, : రాష్ట్రంలో 2030 నాటికల్లా 6.68 మిలియన్ టన్ ఆఫ్ ఆయిల్ ఈక్వలెంట్ (ఎంటీ–వోఈ) ఇంధనాన్ని పొదుపు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర ఇంధన సామర్థ్య కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) ఇందుకు సహకరిస్తుందన్నారు. కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సహకారం తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో పెరగనున్న ఇంధన డిమాండ్ అందుకోవడానికి ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలే తక్షణ పరిష్కారమని చెప్పారు. ఇందుకోసమే ఇంధన రంగంలో ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య కార్యక్రమాలు పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఇంధన సామర్థ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యాలకు ఇది దోహదపడుతుందని, ప్రతి కుటుంబం దీని వల్ల ప్రయోజనం పొందుతుందని తెలిపారు. విద్యుత్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న అది ప్రజా ప్రయోజనాలు పరిరక్షించడం కోసమేనని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ రంగం బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎన్నడూ రాజీ పడదని స్పష్టం చేశారు.

**నిరంతర విద్యుత్‌కు అధిక ప్రాధాన్యం..**

24/7 నాణ్యమైన చౌక విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈలక్ష్య సాధనకు ఇంధన సామర్థ్య కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. చౌకలో నాణ్యమైన , తగినంత విద్యుత్ లభ్యత రాష్ట్రంలో ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. దీనివల్ల 24/7 విద్యుత్ సరఫరా మరింత పటిష్టమవుతుందని, ఇది అంతిమంగా పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి ఉపకసరిస్తుందని పేర్కొన్నారు. గతంలో కోవిడ్ సమయంలో వినియోగదారులకు, ఆస్పత్రులకు తదితర కేటగిరీలకు, ఇటీవల దేశ వ్యాప్తంగా ఎంతటి బొగ్గు కొరత సంక్షోభం ఉత్పన్నమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన కరెంటును అందచేయటంలో రాజీ పడలేదని మంత్రి గుర్తుచేశారు. రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు, ఆర్థిక వ్యవస్థ బలోపేతం, రాష్ట్రంలో ప్రతి కుటుంబ సంక్షేమానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కట్టు బడి ఉన్నారు. ఇంధన పొదుపు, సామర్థ్య పెంపు, ట్రాన్స్‌మిషన్ లాస్ తగ్గించుకోవడంలో, పునరుత్పాదక ఇంధన వనరులను పెంపొందించడం, వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడంలో రాష్ట్ర విద్యుత్ రంగం దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యుత్ రంగంగా పేరు తెచ్చుకుందని మంత్రి గుర్తుచేశారు. మున్ముందు కూడా వినియోగదారుల అవసరాలు ఆకాంక్షలు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థ పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

**2070 నాటికి కాలుష్య రహిత రాష్ట్రంగా :**

దేశాన్ని 2070 నాటికి కాలుష్య రహితంగా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇంధన సామర్థ్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని బీఈఈ కోరింది. దీనిలో భాగంగా బీఈఈ సెక్రటరీ ఆర్‌కే రాయ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసిఎం) అధికారులతో ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలు ద్వారా 2030 నాటికీ దేశంలో 45 శాతం ఇంధన వినియోగ అవసరం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందుకోసం అన్ని రాష్ట్రాలు ఇంధన పొదుపు కార్యాచరణను తయారు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు.

**ఏపీలో అనేక కార్యక్రమాలు :**

ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య పెంపు లక్ష్యాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలించిందన్నారు. అలాగే రాష్ట్ర ఇంధన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సత్వరమే చర్యలు తీసుకుందని ప్రశంసించారు. ఏపీని ఇంధన సామర్థ్య రాష్ట్రంగా మార్చడం పట్ల ప్రభుత్వానికున్న నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. దీని వల్ల రాష్ట్రం అనేక విధాలుగా ప్రయోజనం పొందుతుందన్నారు. ఇందుకోసం ఇంధన సామర్థ్య రంగంలో పెట్టుబడులకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంధన సామర్థ్య రంగంలో జాతీయ స్థాయిలో రూ.10.02 లక్షల కోట్ల పెట్టు బడులకు అవకాశం ఉందన్నారు. దీనివల్ల రాష్ట్ర ఆర్థికాభివృధితో పాటు ఉపాధి కల్పన, పర్యావరణం మెరుగవుతుందని పేర్కొన్నారు.

**కీలక రంగాలను భాగస్వాములను చేయాలి..**

ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యమైన 6.68 ఎంటీ–ఓఈ ఇంధన పొదుపు సాధనకు అన్ని కీలక పరమైన రంగాలను భాగస్వాములుగా చేయవల్సిందిగా బీఈఈ కార్యదర్శి కోరారు. జాతీయ స్థాయి లక్ష్యమైన 150 ఎంటీ–ఓఈ ఇంధనం పొదుపునకు ఇది దోహద పడుతుందని 887 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను 2030 నాటికీ తగ్గించడంలో కూడా దోహదకారి అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో వార్షిక విద్యుత్ డిమాండ్ దాదాపు 66000 మిల్లియను యూనిట్లు ఉండగా అందులో దాదాపు 15000 మిలియన్ యూనిట్లు– పొదుపుచేసే అవకాశం ఉందని ఏపీఎస్ఈసిఎం అధికారులు వివరించారు. ప్రధానంగా పారిశ్రామిక, మునిసివల్, వ్యవసాయ, గృహ వినియోగ రంగాలలో ఇంధన సామర్థ్య కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రస్తుతం రూపొందిస్తున్న రాష్ట్ర ఇంధన కార్యాచరణ ప్రణాళిక దోహదపడుతుందన్నారు. ఇందుకు సహకారం అందిస్తున్న బీఈఈ కు ఏపీఎస్ఈసిఎం అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# డెంగ్యూ టెన్షన్..టెన్షన్

హైదరాబాద్, జూన్ 12, :దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాలు ఎంట్రీ ఇచ్చాయి. తొలకరి జల్లులు పలకరిస్తున్నాయి. దీంతో వేడి నుంచి కొంత ఉపశమనం లభించింది. అయితే వేసవి నుంచి ఉపశమనంతో పాటు సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాద ఘంటికలు కూడా మోగుతున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి సంవత్సరం వర్షాకాలం నుండి అక్టోబర్ వరకు డెంగ్యూ–మలేరియా వ్యాధుల బారిన అధిక మంది పడుతున్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. ఓఅఆ డెంగ్యూ కేసులపై ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం, జనవరి 1, 2022 నుండి మే 28, 2022 వరకు, 111 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో, ఈ కాలంలో 18 మలేరియా కేసులు నమోదయ్యాయి. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో డెంగ్యూ–మలేరియా కేసులు కూడా నమోదుతున్నాయి. ఈ వ్యాధుల వలన చాలా మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. కనుక ఈ వ్యాధులను తేలికగా తీసుకోకూడదని వైద్య సిబ్బంది హెచ్చరిస్తున్నారు. ఆడ ఏడిస్ దోమ కుట్టడం వల్ల డెంగ్యూ వస్తుంది. ఈ దోమలు మురికిలో కాకుండా పరిశుభ్రమైన ప్రదేశాల్లో వృద్ధి చెందుతాయి. నగరాల్లో పరిశుభ్రమైన ప్రదేశాల్లో నివసించే వారు డెంగ్యూ బారిన పడుతున్నారు. ఇది టైప్–1, టైప్–2, టైప్–3 , టైప్–4 అని నాలుగు రకాలు. దీనిని బ్రేక్ బోన్ ఫీవర్ అని కూడా అంటారు. డెంగ్యూ జ్వరం రకాన్ని బట్టి లక్షణాలు ఉంటాయి. చలి జ్వరం, ముక్కు నుంచి లేదా చిగుళ్ళ నుంచి రక్తం వస్తుంది. కొన్ని సార్లు బాధితుడు స్పృహ కోల్పోతాడు. రక్తపోటును కూడా తగ్గిస్తుంది. తలనొప్పి, కండరాల, ఎముక నొప్పి, ముసిముసి నవ్వులు, కళ్ళు నొప్పి, చర్మం పై దద్దుర్లు, నోరు రుచిని కోల్పోవడం వంటివి సాధారణ లక్షణాలుఇంటి లోపల, వెలుపల నీరు నిలిచిపోకుండా ఏర్పాటు చేసుకోండి. నీరు నిల్వ ఉందని విధంగా ప్రదేశాలను శుభ్రంగా ఉంచండి.. వాటర్ ట్యాంక్‌ను మూతపెట్టి ఉంచండి. వారానికి ఒకసారి గది కూలర్ , వాటర్ ట్యాంక్‌లో పెట్రోల్ లేదా కిరోసిన్ చల్లండి ఫ్రిజ్ దిగువన ఉన్న వాటర్ ట్రేని రోజూ శుభ్రం చేసుకోండి. డెంగ్యూ జ్వరం వచ్చిన వ్యక్తి రక్తంలో ప్లేట్‌లెట్ కౌంట్ గణనీయంగా తగ్గడం ప్రారంభించినప్పుడు డెంగ్యూ మరింత తీవ్రమవుతుంది. ప్లేట్‌లెట్స్‌ని క్లాటింగ్ సెల్స్ అంటారు. కనుక ఎవరికైనా ప్లేట్‌లెట్ కౌంట్ స్థాయి ఇప్పటికే తక్కువగా ఉంటే.. వీరు ఇతరులకన్నా త్వరగా డెంగ్యూ బారిన పడవచ్చు.

# జిల్లా కోర్ కమిటీల నిర్మాణానికి బహుజనులకు ఆహ్వానం పలికిన అంబేద్కర్ టీవీ ఛానల్...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఫిలాసఫీతో స్నేహ గ్రూప్ ,సాంఘికంగా , పే బ్యాక్ టు సొసైటీ సిద్ధాంతాలతో, బహుజన ఆర్థికాభివృద్ధికి , ప్రజా మీడియా నిర్మించి పని చేస్తున్న విషయం మీ అందరికీ విదితమే. ఈ అంబేద్కర్ టీవీ ఛానల్ కు జిల్లా కోర్ కమిటీ ల నిర్మాణానికి బహుజనులందరికీ ఆహ్వానం పలికారు స్నేహ సంస్థ ల, అంబేద్కర్ టీవీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS vrs .

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

ఎల్లప్పుడు టీవీ స్క్రీన్ మీద అంబేద్కర్ ,పూలే , బుద్ధుని ఫోటోలతో 24 గంటలు చాలెంజ్ గా చూపిస్తూ ,బహుజన వార్తలను ముఖ్యమైన వార్తలుగా టెలికాస్ట్ చేస్తూ ,బహుజన రాజ్యాధికార సాధనకు పాలుపంచుకోవడానికి ఛానల్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ టీవీ ఛానల్ నిర్మాణము ,నిర్వహణలో పాలు పంచుకోవటానికి ఒక్కొక్క జిల్లాకు ఒక కోర్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కోర్ కమిటీలో పనిచేయటానికి ఇష్టమైనవారు ఈ నెంబర్ కు వాట్స్అప్ 091 98854 09088 చేయగలరని ఆయన తెలిపారు.

## ఈ నెల 27న టెట్ ఫలితాలు



హైదరాబాద్: తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు సుమారు 90శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు కన్వీనర్ తెలిపారు. ఉదయం నిర్వహించిన పేపర్–1కు 3,18,506 (90.62శాతం), పేపర్–2కు 2,51,070 (90.35శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. టెట్ ఫలితాలను ఈనెల 27న విడుదల చేయనున్నట్టు కన్వీనర్ తెలిపారు.

# దిశ నిందితుడి కుటుంబంలో విషాదం



హైదరాబాద్: తన కొడుకును అన్యాయంగా చంపారని ఆ తండ్రి ఆక్రోషించాడు. న్యాయం కోసం మూడు ఏళ్లపాటు ఆయన ఎక్కని గడప.. తొక్కని వాకిలి లేదు. తన కొడుకును పోలీసులు పథకం ప్రకారమే హత్య చేశారని నిర్ధారణవ్వడంతో తన కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఎంతగానో పొంగిపోయాడు. న్యాయాన్ని కళ్ల చూడకుండానే తనువు చాలించాడు. దిశ కేసులో నిందితుడైన జోళ్ల శివ కుటుంబంలో విషాదం ఆవిరించింది. శివ తండ్రి రాజప్ప మృతి చెందాడు. ఇదే కేసులో నిందితుడైన చెన్నకేశవులు తండ్రి కురమయ్య రోడ్డు మృతి చెందాడు. కొడుకుల్ని పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఈ కుటుంబాలున్నాయి. న్యాయం జరగాలని మూడు సంవత్సరాల నుండి పోలీస్ స్టేషన్‌లు కోర్టుల చుట్టూ ఆ కుటుంబాలు తిరిగాయి. ఆర్థిక కారణాలు, అనారోగ్య సమస్యలు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక జోళ్ల రాజప్ప మృతి చెందాడని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి. ఎన్‌కౌంటరైన నలుగురు నిందితులను పోలీసులే కాల్చి చంపారని సుప్రీంకోర్టు నియమించిన సిర్పుర్కర్ కమిషన్ నిర్ధారించింది. నివేదిక తర్వాత నిందితుడు కుటుంబంలో పెద్ద దిక్కు చనిపోవడంతో విషాదం నెలకొంది. ఎన్‌కౌంటర్ బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరు నిందితుల కుటుంబంలో రెండు మరణాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12. పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13. ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14. కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 13, జూన్ 2022


## ఆర్‌బీఐ తీరు మారాలి!

రెండేళ్లపాటు కరోనా మహమ్మారి సృష్టించిన విధ్వంసమూ... దాన్ని ఎదుర్కొనడంలో మన వైఫల్యాలకూ తోడు అనుకోకుండా వచ్చిపడిన రష్యా–ఉక్రెయిన్ లడాయి దేశంలో ద్రవ్యోల్బణం హద్దులు మీరడానికి దారితీస్తోంది. దాని కట్టడికి ఇంతవరకూ తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితా లివ్వడం లేదని రిజర్వ్‌బ్యాంకు తాజా నిర్ణయం చెబుతోంది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని రెండో త్రైమాసి కానికల్లా 6 శాతంకన్నా తక్కువ స్థాయికి నిలువరించాలన్న తన లక్ష్యం విఫలమైందని గ్రహించిన రిజర్వ్‌బ్యాంకు పరపతి విధాన కమిటీ(ఎంపీసీ) బ్యాంకులకు తానిచ్చే రుణాలపై వడ్డీరేటు(రెపో రేటు)ను అరశాతం పెంచింది.కేవలం అయిదు వారాల వ్యవధిలో రెండోసారి రెపో రేటు పెంచి దాన్ని 4.9 శాతంకి చేర్చడం వర్తమాన ఆర్థిక స్థితిగతులకు అద్దం పడుతోంది. ఆర్‌బీఐ సమీక్షలో ద్రవ్యోల్బణానికి సంబంధించిన అంచనాలు చూస్తుంటే దాని కట్టడి ఇప్పట్లో సాధ్యమేనా అన్న సందేహాలు తలెత్తకమానవు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం మొత్తంగా 5.7 శాతం ఉండగలదని గతంలో అంచనా వేసిన ఆర్‌బీఐ అదిప్పుడు 6.7 శాతానికి ఎగబాకగలదని అంటు న్నది.అంటే ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కూడా పెద్దగా ఫలితాన్నివ్వకపోవచ్చని అది పరోక్షంగా ఒప్పుకుంటున్నది. 2040 కల్లా దేశ ఆర్థిక వ్యవస్థ 20 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని ఆర్థిక నిపుణులు ఊరిస్తున్న తరుణంలో ద్రవ్యోల్బణం పగ్గాలు తెంచుకుని పరుగులు పెట్టడం ఎవరికైనా ఆందోళన కలిగించేదే. రెపో రేటు పెరగడం పర్యవసానంగా గృహ, వాహన రుణాలతోపాటు ఇతర రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. నెలవారీ చెల్లించే ఈఎంఐలు భారమవుతాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం పర్యవసానంగా ప్రపంచ సరఫరా అస్తవ్యస్థమైన సంగతిని కాదనలేం. బొగ్గు మొదలుకొని ఎరువుల వరకూ అన్నింటికీ కొరత ఏర్పడింది. కనీసం ఈ ఏడాది చివరికైనా సరఫరా వ్యవస్థ సర్దుకుంటుందన్న ఆశ లేదు. కనుక రాగల కాలంలో ఆహారం, ఇంధనం, కమోడిటీల ధరలు మరింతగా పెరుగుతాయే తప్ప తగ్గవు. ఈ ఏడాది నైరుతీ రుతుపవనాలు సహ కరించి సాధారణ వర్షపాతం ఉండొొచ్చన్న అంచనాలు మాత్రమే కొంత ఆశాజనకంగా ఉన్నాయి.దాంతోపాటు పామాయిల్ ఎగుమతులపై ఇండోనేసియా ఆంక్షలు ఎత్తివేయడం కొంతవరకూ శుభసూచికం. అయితే ఇలాంటి పరిణామాలు పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై ఏమేరకు ప్రభావం చూపుతాయన్నది వేచిచూడాల్సి ఉంది. 2016లో అప్పటి రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ రఘురాం రాజన్ తప్పుకున్నాక విధాన నిర్ణాయక ప్రక్రియ మారింది. అప్పట్లో ఆయన దేశీయ వృద్ధిని దెబ్బతీసేలా, సంపన్న దేశాలు లాభపడేలా వడ్డీ రేట్లు పెంచుతూ పోయారన్న నింద ఎదుర్కొన్నారు. ఆ తర్వాతే ఏక వ్యక్తి నిర్ణయానికి బదులు బహుళ వ్యక్తుల ఆలోచనలకు చోటిస్తూ ఎంపీసీ ఆవిర్భవించింది. ద్రవ్యోల్బణం కట్టడే రిజర్వ్ బ్యాంకు ప్రధాన లక్ష్యంగా మారింది.కానీ 2008లో ప్రపంచవ్యాప్త ఆర్థిక మాంద్యం సమయంలో బ్యాంకు వ్యవహరించిన తీరుకూ, దాని ప్రస్తుత పనితీరుకూ ఏమాత్రం తేడా లేకుండా పోయింది. ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులు లేకుండా సాగడానికి కేంద్రమూ, రిజర్వ్ బ్యాంకు సమన్వయంతో వ్యవహరించడం అత్యుత్తమనడంలో ఏమాత్రం సందేహం లేదు. కానీ అదే సమయంలో బ్యాంకు నిర్మొహమాటంగా ఉండటం, చొరవ ప్రదర్శించడం అత్యవసరం. అది సక్రమంగా లేకపోవడం వల్ల కావొచ్చు... ద్రవ్యోల్బణ గమనాన్ని అంచనా వేయడంలో, దాని కట్టడికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో రిజర్వ్‌బ్యాంకు విఫలమైంది.ఎంపీసీ సభ్యులకు చట్టపరంగా విశేష అధికారాలున్నాయి. ఏదైనా అంశంపై విభేదించేందుకు, తమ అసమ్మతి రికార్డు చేసేందుకు వారికి అవకాశం ఉంది. కానీ కమిటీ సభ్యుల్లో ఎవరూ దీన్ని వినియోగించుకున్న దాఖలా లేదు. ఏక వ్యక్తి నిర్ణయాలు సమస్యలు సృష్టిస్తాయనీ, సమష్టి ఆలోచనలు మెరుగైన విధానానికి దోహదపడతాయనీ ఆశించింది కాస్తా ఆచరణలో ఇలా అఘోరించింది. కరోనా ఉగ్రరూపం దాల్చినప్పుడు విధించిన లాక్‌డౌన్‌లతో కోట్లాదిమంది ఉపాధి కోల్పో వడం, మరిన్ని కోట్లమందికి ఆదాయాలు పడిపోవడం వంటి కారణాలతో డిమాండు అడుగం టింది. సరైన డేటా అందుబాటులో లేకపోవడంతో ద్రవ్యోల్బణం గురించి, ఇతర అంశాల గురించి రిజర్వ్‌బ్యాంకు సరిగా అంచనా వేయలేకపోయిందనడంలో సందేహం లేదు. ప్రపంచ వృద్ధి రేటు ఈసారి 4 శాతం ఉండగలదని గతంలో అంచనా వేసిన ఐక్యరాజ్యసమితి దాన్ని ఇప్పుడు 3.1 శాతానికి తగ్గించింది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు సైతం తమ గత అంచనాలను సవరించు కున్నాయి.ఇవన్నీ మన చేతుల్లో లేని పరిణామాలు. కానీ 2020 నుంచీ ఆర్థికరంగ నిపుణులు చేస్తున్న హెచ్చరికలను పట్టించుకోవడంలో బ్యాంకు ఎందుకు విఫలమైందన్న ప్రశ్నకు సరైన సమాధానం లేదు. టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం నిరుడు ఏప్రిల్‌లో 10.7 శాతం ఉండగా, మొన్న ఏప్రిల్‌కు 15 శాతానికి చేరింది. సహజంగానే దీని ప్రభావం రిటైల్ ధరల సూచీపై పడుతుంది. ఆ సూచీ 4 శాతంగా ఉంటేనే నిత్యావసరాల ధరలు నియంత్రణలో ఉంటాయి. అందుకు భిన్నంగా అది 6 శాతానికి చేరుకుంది. తన నిర్వ్యాపకత్వం వల్ల ఏమైందో తెలిసింది గనుక రిజర్వ్‌బ్యాంకు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. తన విధాన నిర్ణయ ప్రక్రియను మెరుగుపరుచుకుని, సంక్షోభ నివా రణకు అవసరమైన చర్యలు సకాలంలో తీసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుంది. సామా న్యుల జీవితాలు ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగుతాయి.

# అంగీకారం లేని చర్యలన్నీ దాడులే





జూబిలీహిల్స్‌లో మైనర్ యువతిపై జరిపిన సామూహిక అత్యాచారంలో రాజకీయ పరపతి ఉన్న కుటుంబాల యువకులు ఉండటంతో పోలీసులు కేసు నమోదులో తాత్సారం చేయటం రాష్ట్రంలో అమలవుతున్న సమన్యాయం గురించి సహజంగానే అనేక ప్రశ్నలు లేవదీసింది. పేద వర్గాల, కింది కులాల యువకుల ప్రమేయం ఉన్నప్పుడు అత్యుత్సాహంతో నియమ నిబంధనలు అతిక్రమించి వ్యవహరించే వ్యవస్థ డబ్బు, పరపతి, రాజకీయ అధికారం ఉన్న యువకుల దగ్గరికొచ్చేటప్పటికి అన్ని రకాల నియమాలు వల్లించటమేమిటి? బాలికలు, స్త్రీలపై జరిగే హింస పట్ల రాష్ట్ర అధికార వ్యవస్థకు ఉన్న నిబద్ధత గురించి కూడా ఇది అనుమానాలు రేకెత్తించింది. అయితే, జరుగుతున్న వాటన్నింటి మధ్య ఆందోళన కలిగించే విషయం 'ఆ యువతి ఇష్టపూర్వకంగానే, తన అంగీకారంతోనే కారు ఎక్కింది కదా' అని ప్రజల మధ్య పాకుతున్న వాదన.అత్యాచార ఘటనల్లో అంగీకారం (కన్సెన్ట్) గురించిన చర్చ ఈ రోజుది కాదు. స్త్రీలు, యువతులు రెచ్చగొడితే తప్ప మగవాళ్ళు తమంతట తాము వారి మీద పడరనీ, స్త్రీల అంగీకారం లేకుంటే లైంగిక చర్య అసాధ్యమనీ వాదించే వారి సంఖ్య తక్కువేమీ కాదు. స్త్రీలు, యువతులు తమ పైన జరిగిందని చెప్పే అత్యాచారాలు సాధారణంగా వారి అంగీకారంతో జరిగే ఉంటాయనీ, కేవలం తమ స్వలాభం కోసమే జరిగిన దాని గురించి అబద్ధాలు చెప్తారనే బలమైన నమ్మకం పోలీసుల్లో, కోర్టుల్లోనే కాక, ప్రజా సంస్కృతిలో కూడా అది విస్తారంగా ఉంది. ఒక మహిళ వంటి మీద గాయాలు లేకున్నా, ఆ పురుషుడి వంటి మీద గాయాలు చెయ్యకపోయినా ఆ మహిళ లైంగిక చర్యకి అంగీకరించింది అని అర్థం చేసుకోవాలనే నియమం ఒకటి శిక్షా స్మృతిలో ఉంది. మహిళా ఉద్యమ పోరాట ఫలితంగా 1984లో ఆ నియమాన్ని మార్చారు. దీని ఫలితంగానే అప్పుడు అధికారపూరిత సంబంధాల్లో జరిగే సంఘటనలకు, పురుషులు గుంపుగా చేసే సంఘటనల్లోనూ బాలికలు అంగీకారం ఇచ్చినట్లు ఏ మాత్రం భావించకూడదని చట్టం గుర్తించటం మొదలు పెట్టింది. అయితే లైంగిక సంబంధాలు, చర్యల్లో అంగీకారం గురించి ప్రజా రంగంలో జరుగుతున్న చర్చ తీరుతెన్నులు భిన్నంగా ఉన్నాయి. ఆ చర్చ ఇప్పటికీ 'సమాజం ఎంత మారినా, స్త్రీ పురుషులు ఎన్ని చోట్ల కలిసి పని చేసినా, ఎన్ని స్నేహాలు పెంచుకున్నా, మగవాళ్ళు సహజంగానే ఏ స్త్రీనైనా లైంగిక దృష్టితోనే చూస్తారని, అవకాశమొస్తే వారిని వాడుకోవాలని చూస్తారని, దానికి బలం వాడటానికి వెనుకాడరని, కాబట్టి బాలికలు, స్త్రీలు వారితో ఎప్పుడూ, ఎన్నటికీ జాగ్రత్తగా, హద్దుల్లో మాత్రమే వ్యవహరించాలనే' దృష్టితోనే నడుస్తోంది. ఇది అనాగరిక దృక్పథం. ఈ అనాగరిక దృక్పథాన్ని చాలా మంది 'వాస్తవిక దృక్కోణం' అని కూడా నమ్మబలుకుతుంటారు.ప్రవృత్తి పరంగా స్త్రీ పురుషులు ఎప్పటికీ మారరనే అశాస్త్రీయ ధోరణితో నడిచే ఈ చర్చ గత వందేళ్లలో మన దేశంలోనే జరిగిన మార్పుల గురించి గుర్తించటానికి సిద్ధంగా లేదు. స్త్రీలని ఎప్పటికప్పుడు హద్దులు దాటమని వందేళ్ల క్రితం నాటి సామాజిక ఉద్యమాల దగ్గరినుండి నేటి ప్రభుత్వాలు రోజు వారీ చేసే స్త్రీల సాధికారత ప్రకటనల వరకూ ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. మీకు హద్దులు లేవు, సైన్యంలోకి రావచ్చు, పోలీసులు కావచ్చు, రోదసిలోకి వెళ్లొచ్చు, యూనివర్సిటీలకి వీసీలు కావచ్చు, కలెక్టర్లు కావచ్చు అని చెప్పుకుంటూ వస్తున్నాయి. బాలికలు, బాలురు అలాగే యువతులు, యువకులు చదువులు, ఆటల్లో పోటీ పడుతున్నారు. ఇంకా అనేక రకాల పోటీల్లో పాల్గొంటున్నారు. వీటన్నిటినీ చూస్తే ఈ స్త్రీ –పురుష ప్రవృత్తి సిద్ధాంతం తప్పని ఎవరికయినా అర్థమవుతుంది. ఇన్ని విషయాల్లో మారుతున్న బాలికలు, బాలురు, యువతీ యువకులు రొమాంటిక్ సంబంధాల విషయంలో మాత్రం మారకుండా ఎలా వుంటారు?ఇలా మారుతున్న పరిస్థితులని, మహిళా ఉద్యమకారుల కృషి ఫలితంగా 2013లో జరిగిన చట్టమార్పులు గుర్తించాయి. యువతీ యువకుల/ స్త్రీ – పురుషుల సంబంధాల్లో అంగీకారానికి అవి కొత్త నిర్వచనాలు ఇచ్చాయి. మారుతున్న పరిస్థితుల్లో పాత హద్దులు చెరిగి, కొత్త హద్దులు ఏర్పడాల్సిన అవసరాన్ని గుర్తించాయి. యువతీ యువకులు దగ్గరగా మెలిగే పరిస్థితుల్లో ప్రతి చర్యకి అంగీకారం అవసరం అనే కొత్త హద్దు ఈ సందర్భంగానే ఏర్పరిచారు. మార్పుని ఆహ్వానిస్తూనే, శారీరక సంబంధాల పరిణామం, ఇష్టపూర్వకమయినా, బలవంతంగా జరిగేవయినా, ఇప్పటికీ స్త్రీలపైనే తీవ్రంగా వుంటాయనే సామాజిక వాస్తవికతని గుర్తించిన చట్ట మార్పులివి. 2012లో ఢిల్లీలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనతో చట్టంలో మార్పులొస్తే, 2017లో మీ టూ ఉద్యమ సందర్భంలో అనేక మంది స్త్రీలు అంగీకారంపై చర్చని ముందుకు తీసుకెళ్లారు. విషయం సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలా, కాదా అని కాక, సన్నిహిత సంబంధాల్లో కూడా అంగీకారం లేని చర్యలన్నీ దాడులనే భావనని సమాజంలోకి తెచ్చింది. మొదట ఇష్టంతో కొన్నింటికి ఒప్పుకున్నంత మాత్రాన, తర్వాత మగవాళ్ళు చేయాలనుకునే, చేసే అన్ని లైంగిక చర్యలకి వాళ్ళు అంగీకారాన్ని తెలిపినట్లు కాదని అర్థం చేయించటానికి ప్రయత్నించింది.నడుస్తున్న ఈ చరిత్ర నేపథ్యంలో, ఇప్పటి సంఘటనని చూద్దాం. జూబిలీహిల్స్ మైనర్ అమ్మాయి ఇష్టంతోనే పబ్‌కి వెళ్లిఉండొచ్చు. తర్వాత తనకి తెలిసిన అబ్బాయే కాబట్టి ఆ అబ్బాయితో కారులో ఇంటి వరకూ ప్రయాణం చెయ్యటానికి సిద్ధపడి ఉండొచ్చు. దీన్ని కూడా అడ్వెంచర్ అందామా మనం? అబ్బాయి మంచివాడని నమ్మింది కాబట్టే అమ్మాయి కారెక్కింది. మరి అతడేం చేసాడు? పచ్చి నమ్మకద్రోహం. మగ స్నేహితులతో కలిసి ఆమెని సామూహిక లైంగిక దాడికి గురిచేశాడు. దానికి ఏ అమ్మాయి అయినా అంగీకారం తెలుపుతుందా? చర్చ జరగాల్సింది నమ్మిన స్నేహితురాలికి ద్రోహం చేసే అబ్బాయిల గురించి కదా? అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి చదువుకుంటూ, పబ్‌లకి వెళ్తూ, సెలెబ్రేట్ చేసుకోవటం మామూలవుతున్న ఈ సందర్భంలో ఎందుకు అబ్బాయిలు నమ్మిన స్నేహితురాళ్ళకి ఇటువంటి ద్రోహం చేస్తున్నారు అనేది చర్చలోకి రాకుండా, అమ్మాయిలు హద్దుల్లో ఉండాలి అన్న చర్చ ఎందుకు నడుస్తున్నట్లు?'మా కాలంలో అయితే మేమెప్పుడూ హద్దులు మీరి ప్రవర్తించే వాళ్ళం కాదు, ఎప్పుడూ దూరంగానే ఉండేవాళ్ళం' అనే ఆడవాళు ,, మగవాళ్ళు కోకొల్లలు. వీరు సైతం గుర్తించాల్సిన విషయం మారుతున్న పరిస్థితులు సన్నిహితంగా మెలిగే సందర్భాలని ఏర్పరిచి, కొత్త రకమయిన హద్దుల్ని నేర్చుకోవాల్సిన అవసరాన్ని, దానికోసం అమ్మాయిలు, అబ్బాయిలుకూడా మారాల్సిన సందర్భం కల్పించాయని. ఈ హద్దులు పాత సమాజ విలువలను అనుసరించి కేవలం అమ్మాయిలకే కాదు, అబ్బాయిలకి కూడా అని అర్థం చేసుకున్న యువకులు, ఇప్పటికే తయారవుతున్నారని. ఎంత సన్నిహితంగా మెలిగినప్పటికీ, అమ్మాయిల ఇష్టాయిష్టాలని అర్థం చేసుకోవటం, నీకు ఇది చెయ్యటం ఇష్టమేనా అని అడగటం పెద్ద కష్టమయిన విషయమేమీ కాదు కదా? అలా మారని అబ్బాయిలకి ఈ విషయం నేర్పాల్సిన సందర్భం వచ్చినప్పుడు చర్చ యువతుల, స్త్రీల 'హద్దు మీరిన' ప్రవర్తన చుట్టూనే ఇంకా తిరగటం బాధ్యతారాహిత్యాన్ని సూచించదూ? బాలికలు, యువతులు, స్త్రీలు రెండు శతాబ్దాలుగా సమాజం కల్పించిన సమానత్వ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని కొంత మేర అనుభవిస్తూ వాటి సరిహద్దులని తమ కోసం, మిగిలిన వారి కోసం విస్తరించటానికి ప్రయత్నిస్తూ వస్తున్నారు. సమస్య వారితో కాదు, వారిపైన దాడులు జరిపిన, జరుపుతున్న వాళ్ళతో. విషయం, అప్పుడూ, ఇప్పుడూ అంగీకారం గురించే. 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' అన్న విలువలు స్త్రీలకి తమ ఇష్టాయిష్టాల గురించి కనీసం చెప్పుకోలేని సమాజ పరిస్థితుల్లో చెలామణి అయ్యేవి. మనం ఇప్పుడు మాట్లాడుకోవాల్సింది, ఆ పరిస్థితులు మారుతున్న సందర్భంలో, సన్నిహిత సంబంధాల్లో అంగీకారాన్ని అర్థం చేసుకోవటం గురించి, శారీరక సాన్నిహిత్యం మొదలయిన తరువాత కూడా వద్దు అంటే ఒప్పుకుని పక్కకి జరగటం గురించి. ఎంత కష్టమయినా, సంక్లిష్టమయినా, ఆ చర్చని ఇప్పటికయినా ప్రారంభించాల్సిన అవసరం ఉంది.

# ఆ నామవాచకం ఓ చైతన్య జ్వలనం!



ఓ జ్ఞానజ్యోతీ, భారత రాజ్యాంగ నిర్మాతా, ప్రపంచ మేధావీ అయిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరును కోనసీమకు పెట్టడంలో ఒక చారిత్రక నేపథ్యం ఉంది. అంబేడ్కర్ స్వయంగా తూర్పుగోదావరి ప్రాంతమంతా పర్యటించారు. ఈ ప్రాంతమంతా చారిత్రకంగా బౌద్ధ భూమి. ఇక్కడ వేల సంవత్సరాలు బౌద్ధం విరాజిల్లింది. అందుకే ఇక్కడ సామాజిక సామరస్యం ఎక్కువ. సర్ ఆర్థర్ కాటన్ మహోన్నతమైన కృషి వల్ల ఇక్కడ వ్యవసాయ విస్తరణ జరిగింది. ప్రాజెక్టుల నిర్మాణంలోనూ, బ్యారేజీల నిర్మాణంలోనూ, నీటిపారుదల కాల్వల నిర్మాణంలోనూ ప్రజలందరూ కులమత భేదాలు లేకుండా భాగస్వాములయ్యారు. ఇక్కడ భాష కూడా అందరూ ఒకే రకంగా కుల మతాలకు అతీతంగా మాట్లాడతారు. ఊనికలు ఒకే రకంగా ఉంటాయి. ఇక్కడ కులాలు రూపొందాయి కానీ కులాలు లేవు. అంబేడ్కర్ స్ఫూర్తితో ఇక్కడ విద్య వికసించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరులో వ్యక్తిత్వ నిర్మాణం ఉంది. విద్యా వికాసం ఉంది. ప్రపంచ జ్ఞానం ఉంది. ముఖ్యంగా ఆత్మగౌరవం ఉంది. బౌద్ధ సంస్కృతీ వికాసం ఉంది. సామాజిక సమతుల్యత ఉంది. ఆర్థిక సముత్తేజం ఉంది. కుల నిర్మూలన ఉంది. అంబేడ్కర్ పేరు వలన కోనసీమకే కీర్తి వస్తుంది. అంబేడ్కర్‌ది అంతర్జాతీయ నామవాచకం. అందుకే కోనసీమకు అంబేడ్కర్ పేరు ఉచితమై నది. ఆ పేరును భారతదేశంలో ఎక్కువ విశ్వవిద్యాలయాలకు పెట్టారు. భారత దేశంలో ఉన్న ఏడు లక్షల గ్రామాల్లో ఎక్కువ గ్రామాలకు పెట్టిన పేరు అంబేడ్కర్. ఆయన నామవాచకంలో విద్యా, సాంస్కృతిక వికాసం ఉంది. అంబేడ్కర్ కుల నామవాచకం కాదు. కుల నిర్మూ లనా ప్రతీక! అది మతాలకు, కులాలకు సంబంధం లేని జాతీయ స్ఫూర్తిని కలిగిస్తుంది.అంబేడ్కర్ విగ్రహాన్ని లండన్‌లోని 'ఇండియన్ హౌస్'లో రూపొందించుకున్నారు. నేను స్వయంగా వీక్షించాను. ఆ విగ్రహ సమక్షంలో నా రచన 'కాస్ట్ అండ్ ఆల్టర్నేటివ్ కల్చర్' పుస్తకాన్ని వీపీ సింగ్ ఆవిష్కరించారు. లండన్ మ్యూజియం లైబ్రరీలో అంబేడ్కర్ చిత్ర పటం ఉంది. అదీ నేను స్వయంగా వీక్షించాను. లండన్ 'హౌస్ ఆఫ్ కామన్స్'లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ శత జయంతి చేశారు. దానికి నేను హాజరయ్యాను. అంబేడ్కర్ నామవాచకం బుద్ధుని తర్వాత, అశోకుని తర్వాత భారతదేశ ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచింది. నిజానికి కోనసీమ ప్రేమసీమ! ఇక్కడ అంబేడ్కర్ పేరు పెట్టినందుకు వచ్చిన ఆవేశం నీటి తుంపరల నుండి వచ్చిన అగ్నిచ్ఛట లాంటిది. కొన్నిసార్లు ఆవేశం అనర్థానికి దారి తీస్తుంది. ప్రతి ఆవేశం వెనుక కొన్ని రాజకీయ కారణాలుంటాయి. ఈ రాజకీయ కారణాలకు అతీతమైన వాడు అంబేడ్కర్. భారతదేశాన్ని కులరహిత సమాజంగా తీర్చిదిద్దాలనుకున్నవారు. సమాజ పరిణామంలో కులం ఇటీవల వచ్చింది. మళ్లీ అది పోతుంది. కుల భావనకు విరుగుడు జ్ఞానార్జనే అని అంబేడ్కర్ చెప్పారు. మను షులకు మనుషులు పుడతారనేది జ్ఞానం. కులాలకు మనుషులు పుట్టరనేదే తత్త్వం. మామూలు మనుషులు, ప్రతిభ లేని మనుషులు కులం పేరు చెప్పుకుని బతకాలని చూస్తారు. కులానికి అతీతమైన నామవాచకాలు ఇప్పుడు దేశానికి అవసరం. అంబేడ్కర్‌ను మహాత్మా గాంధీ 'డాక్టర్' అని పిలిచారు. ఆనాటి ప్రజా సమూహాలు అంబేడ్కర్‌ను 'బాబా సాహెబ్' అని పిలిచాయి. అంటే తండ్రి అని అర్థం. పెరియార్ రామస్వామి నాయకర్ అంబేడ్కర్‌ను 'బాబా సాహెబ్' అనే ప్రస్తావించారు. ఆయన భారతదేశానికి తండ్రి స్థాయికి బతికి ఉన్నప్పుడే ఎదిగారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంబేడ్కర్ మరణించినప్పుడు 'భారత దేశ ధ్రువతార' రాలిపోయిందని అన్నారు. అంబేడ్కర్ ఐదు లక్షల మందితో 1956 అక్టోబర్‌లో పూనాలో జరిపిన బౌద్ధ దీక్షకు కోనసీమ నుండి ఆ రోజుల్లోనే ప్రతినిధులు విస్తృతంగా హాజరయ్యారు. ఆయన అందరి మెదళ్లలో దీపాలు వెలిగిస్తూ వెళ్ళారు. కానీ మీరు భవంతులు తగలబెడుతున్నారు. తగలబడిన ప్రతి భవంతీ కొత్తరూపం తీసుకుంటుంది. అంబేడ్కర్ భావజాలంతో మీలో మార్పు రావాలి. నీకు తిరగబడే చైతన్యాన్నిచ్చిన వాడు కూడా ఆయనే అని ముందు గుర్తించాలి. భేదాభిప్రాయాల్ని సదభిప్రాయంగా మార్చు కోవడమే అంబేడ్కరిజం.

# దొడ్డిదారిలో దొంగ పాస్ బుక్‌లు

## అధికారుల మాయాజాలంతో అదనపు భూమి

కల్లూరు, జూన్ 12 (ప్రజాపాలన న్యూస్): రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నది సామెత, అధికారులు తలుచుకుంటే ఏమైనా చేయగలరనేది ప్రస్తుత ట్రెండ్. ఉన్నది ఉన్నట్టు చూపించగలరు, లేనిది ఉన్నట్లు చూపించగలరు. తమ్మిని మమ్మిని చేయడంలో రెవెన్యూ అధికారులది ప్రత్యేక పంథా. మండలంలో తలెత్తిన సమస్యలు చూస్తే వారి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదంటున్నారు ప్రజలు .సాదాబైనామా సమయంలో రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి చేసిన చేతివాటం ఎంతోమంది అమాయక రైతులను అవస్థల పాలు చేసింది. అదే సమయంలో ఉన్నతమైన వారికి దొడ్డిదారిలో దొంగ పాస్బుక్కులు ఇప్పించి,రికార్డ్ వరమైన భూములను పాస్ బుక్ ల రూపంలో అప్పగించడం జరిగింది .వాస్తవానికి క్షేత్రస్థాయిలో అక్కడ భూమే లేదు కొందరి కక్కుర్తి కి ఉన్నట్లు సృష్టించిన అధికార మాంత్రికులు.ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో కొర్లగూడెం రెవెన్యూ గ్రామపంచాయతీలో జరిగిన సంఘటనే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెళితే కొర్లగూడెం రెవెన్యూ గ్రామ పంచాయతీ లో 422/ఈ సర్వే నెంబర్లలో 4.39 కుంటల విస్తీర్ణం కలదు. అట్టి భూమి 1990-91 సంవత్సరంలో చాట్ల పిచ్చయ్య పట్టాదారుగా, అనుభవదారుగా ఉండటం జరిగింది.క్రయ విక్రయ క్రమంలో ఆ భూమిని బైరెడ్డి కమలమ్మ కొనుగోలు చేయడం జరిగినది(1996- 97). కాలక్రమేణా చాట్ల పెద్ద నరసయ్య 422/ఈ ఉన్న 4.39 కుంటల భూమిని కొనుగోలు చేసి స్వాధీన పరచుకుని ఉన్నాడు.తన కుటుంబ అవసరాల నిమిత్తం కొంత భూమిని తన తమ్ముళ్లకు విక్రయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణకు సాదాబైనామా అవకాశం కల్పించడంతో, 422/ఈ సర్వేనెంబర్ లో ఉన్న 04.39 కుంటల్లో చాట్ల పెద్ద వెంకటేశ్వర్లు 1. 10, సీతారాములు0. 05,చాట్ల చిన్న నరసయ్య 30 కుంటలు, కంచపోగు రాధ 30 కుంటలు పోగా, 2.04 కుంటలు తన కుమారుల పేరుతో పాస్ బుక్ లు తీసుకోవటం జరిగింది. అదే గ్రామానికి చెందిన మోదుగు లీల చాట్ల పెద్ద వెంకటేశ్వర్లు దగ్గర0.12 కుంటలు , కంచపోగు రాధ దగ్గర 0. 30 కుంటలు కొనుగోలు చేసి ఎకరం రెండు కుంటల కు 2011 నుండి 422/ ఈ/2/అ పట్టాదారుగా పాస్ బుక్ పొందటం జరిగింది.అదే గ్రామంలో కొందరు అక్రమముగా భూమి లేకుండా తమ పేరు మీద తప్పుడు రికార్డు సృష్టించి పాస్ బుక్ లు ఏర్పాటు చేశారు. దీంతో చాట్ల చిన్న నరసయ్య 30 కుంటలకు 25 కుంటలకే పాస్బుక్ లు వచ్చి 5 కుంటలు %=ా=% లోకి పోయింది.తన మనవరాలు పెళ్ళికి భూమి అమ్మాలను చూస్తే కుదరడం లేదని ఇలా నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు.ఈ ఆగడాలను, దందాలను అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ అక్రమాలకు పాల్పడకండ ఉండటం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిపోర్టర్ ను కూడా మోసం చేయడంలో సిద్ధహస్తులని ఈ ఘటన చూస్తే తెలిసిపోయింది. ప్రభుత్వం రైతుల క్షేమం కోసం కల్పించిన అవకాశం రెవెన్యూ అధికారులు చేతివాటం వరంగా మారింది. తమ లీలలతో ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ఎవరు డబ్బులు ఇస్తే వారికి బై నెంబర్లతో పాస్బుక్కులు ఇవ్వడం పరిపాటిగా మారింది.దాదాపు 422/ఈ సర్వే నెంబర్ లో నిజమైన రైతులు కాక అదనంగా ఆరుగురు రైతులకు పాస్బుక్కులు మంజూరు చేయించారన్న విషయం బయట పడింది.ఈ క్రమంలోనే మోదుగుల లీల 2019 -20 సంవత్సరం లో 422/ఈ/5 సర్వేనెంబర్ లో 1.02 కుంటల భూమి లేకుండా అదనంగా పాస్బుక్ పొందారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ సహాయం నిమిత్తం ఇస్తున్న రైతు బంధు అక్రమంగా పొందటం జరుగుతుంది.సుమారు రెండు సంవత్సరాల తరువాత తెలివిగా ఇదే నెంబర్ తో తాను ఆక్రమముగా పొందిన లేని భూమిని తన భర్త మోదుగు లక్ష్మయ్య పేరు పై రెవెన్యూ అధికారుల సహాయంతో భర్తకు బదలాయించడం జరిగింది. 2020 నుండి అతను కూడా రైతుబంధు పొందడం జరుగుతుంది. విచిత్రం ఏమిటంటే ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే, ప్రభుత్వ ఉద్యోగులై ఉండి లేని భూమిని రెవెన్యూ అధికారుల సహాయంతో దొంగ పాస్బుక్కులు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ ధనాన్ని రైతుబంధు రూపంలో దోచుకోవడం దురదృష్టకరమని అని ప్రజలు అంటున్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే రెవెన్యూ అధికారులకు దొడ్డిదారిలో దోచుకోవాలని చూచే అలాంటి ప్రభుత్వ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమాలకు పాల్పడ్డ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. అక్రమంగా పొందిన దొంగ పాస్ బుక్ లను రద్దు చేయాలని కోరుతూ నిజమైన రైతులను,ప్రభుత్వం ను మోసం చేసిన వారిపై తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చట్టపరమైన, కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదకరంగా ఉన్న గేట్ వాల్ కుండి



రాయికల్, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రం 3వవార్డు ఎస్సీహాస్టల్ చౌరస్తాఏరియాలో మెయిన్ రోడ్డు ఆనుకొని వీధిలోకి వెళ్లే దారి మూలమలుపు పై మిషన్ భగీరథ గేటువాల్ కుండి పైకప్పు గత నాలుగు నెలల నుండి లేదని కుండిపై కప్పులేని కారణంగా వచ్చిపోయే వాహనాలకుగానీ, ప్రజలకు కాని,ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భయపడుతున్నారు.ఈ విషయాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ కు,పురపాలక అధికారులకు, మిషన్ భగీరథ సిబ్బందికి కూడా తెలిపిన ఇప్పటివరకూ గేట్వాల్ పైకప్పు పడలేదని స్థానిక ప్రజలు వాపోయారు. గతంలో గేట్వాల్ కుండి పై కప్పు ఉండే కానిఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కుండీపైకప్పు తీసుకువెళ్లి కుండిపై కప్పులేకుండా చేశారని, కాబట్టి ప్రమాదంజరిగే అవకాశం ఉండటంచేత, దీనిపై పురపాలక సంఘం అధికారులు స్పందించి వెంటనే గేట్వాల్ కుండి పైకప్పు వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పట్టణ ప్రగతిలో అభివృద్ధి పనులు



మేడిపల్లి, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమములో ముఖ్య అతిధులుగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు, డి ఈ శ్రీనివాస్ పాల్గొని రోడ్ నంబర్ 5 లో మొక్కలు నాటి అనంతరం మంచినీటి పైపులైను నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా పట్టణ ప్రగతిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా వేయాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు . అనంతరం కాలనీ వాసులతో కలిసి వివిధ కాలనీలలో ఓపెన్ ప్లాట్లలో పిచ్చి మొక్కలను ,చెత్తను తొలగించడం రోడ్లకు ఇరువైపుల గల గుంతలను పూడ్చడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది, 11వ డివిజన్ వార్డు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ మెంబర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మధిరలో ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్ష

### నిర్వహణాదికారులు తహసీల్దార్ కె రాజేష్, యంఇఓ వై ప్రభాకర్



మధిర ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన టెట్ పరిక్షలలో భాగంగా ఈరోజు మధిరలోని ఠాగూర్ హైస్కూల్,సుశీల జూనియర్ కాలేజీ,సెంట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ , నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్, శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సెంటర్ లలో ఉదయం, మధ్యాహ్నం టెట్ పరిక్ష ప్రశాంతంగా పూర్తి అయ్యాయని పరిక్ష నిర్వహణాదికారులు తహసీల్దార్ కె రాజేష్, యంఇఓ వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మధిరలోని 6 సెంటర్ లలో ఉదయం 1308 మందికి 132 ఆబ్సెంట్ కాగా మధ్యాహ్నం 1321 మందికి 119 మంది ఆబ్సెంట్ కావటం జరిగిందని తెలిపారు. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించిన పరీక్ష కేంద్రాల అధికారులకు పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు.

## ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జూన్ 12, ప్రజాపాలన :జిల్లాలో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టెట్ పరీక్షలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సి.వి.రామన్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 81 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. టెట్ పరీక్ష మొదటి పేపర్ కు 11 వేల 161 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 10 వేల 360 మంది హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా ,రెండవ పేపర్ కు 7 వేల 932 మంది అభ్యర్థులకు గాను 7 వేల 284 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు త్రాగునీరు, విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య సేవలు ఇతరత్రా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రూట్ అధికారులకు, పరీక్షా కేంద్రాల సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. పరీక్ష ముగిసిన అనంతరం సంబంధిత పత్రాలను పోలీసుల బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూంకు తరలించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా విద్యా శాఖ కార్యాలయ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు దళిత బంధు ప్రకటించినట్లే బిసిలకు బిసి బంద్ ప్రకటించాలి: వీరభద్రం



పాలేరు జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో .. (బిసి సెల్ మండల అధ్యక్షులు గుడిబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన) జరిగిన విలేకరుల సమావేశంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల. వీరభద్రం మాట్లాడుతూరాష్ట్ర బడ్జెట్ లో బిసిలకు సగం వాటా కెటాయించాలిబిసిలకు ఐదు వేల కోట్లు కెటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. దళితులకు దళిత బంధు ప్రకటించినట్లే బిసి లకు బిసి బంద్ ప్రకటించాలిబిసిలకు బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి టిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ చూపిస్తుందిబిసిలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది బిసి ల సమస్యల పరిష్కారానికి త్వరలో కలెక్టరేట్ ముట్టడివిలేకరుల సమావేశంలో పాల్గొన్న యస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు. బొందయ్య, నేలకొండపల్లి సర్పంచి రాయపూడి నవీన్, మాజీ సర్పంచ్ మామిడి. వెంకన్న, ఉప సర్పంచి లక్కం ఏడు కొండలు, పాలేరు సేవాదల్ కన్వీనర్ బచ్చలికూర నాగరాజు, మండల బిసి సెల్ నాయకులు, యడవల్లి నాగరాజు, రెడ్డిబోయిన నవీన్, అనంతు సత్యనారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యస్. కె. ఖాజామియా, మండల ఐయన్ టిసి అధ్యక్షుడు గోపి ఉపేందర్, యస్. సి. సెల్ నాయకులు తోళ్ల బుచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ పూర్ రచ్చబండ కార్యక్రమంలో మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం మజీద్ పూర్ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ బీసీ రాష్ట్ర కన్వీనర్ కంటేకార్ రమేష్ జి మజీద్పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలను పట్టి పీడిస్తూపేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని, రైతులకు రైతుబంధు పేరుతో వందల ఎకరాలు ఉన్న స్వాములకు కోట్ల రూపాయలు పడుతున్నారని ఏమీ లేని పేద వారిని నట్టేట ముంచుతున్నారు అని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేళ్లు దాటిన ఏ ఒక్క కొత్త పింఛన్ రాలేదని, కొత్త వారికి రేషన్ కార్డు గానీ రాలేదని, డబుల్ బెడ్ రూమ్ పేరుతో పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి దొంగ నాటకాలు ఆడుతూ కాలక్షేపం చేస్తున్నారని వీళ్లు ఓట్లు అడగడానికి తప్ప ప్రజా సమస్యలపై ఎప్పుడూ కనిపించని నాయకులని, కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక ప్రతి ఇల్లు లేని పేదలకు ఇళ్లు కట్టిస్తామని, ఊర్లో ఎంతమంది ఉన్నా పెన్షన్ రాని వాళ్ళకి పెన్షన్, రేషన్ కార్డు లేని వాళ్లకు రేషన్ కార్డులు ఇచ్చే బాధ్యత నాదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బింగి దాస్, మండల ఎంపిపి బుర్ర రేఖ మహేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడిపల్లి వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీమేడిపల్లి బాలమ్మ సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర ఏళ్ల ఒప్పందం లాంటిది ఏమీ లేదు



వికారాబాద్ బ్యూరో జూన్ 12 ప్రజాపాలన : రెండున్నర ఏళ్ల ఒప్పందం లాంటిది ఏమీ లేదని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ ఘంటాపథంగా చెప్పారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ఇంకా రెండున్నర సంవత్సరాలు నేనే మున్సిపల్ చైర్పర్సన్ ఉంటానని భరోసా కల్పించారు. మహిళా చైర్ పర్సన్ అని కూడా చూడకుండా సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేసి అవమానిస్తారా అని ధ్వజమెత్తారు. ఈ విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.ఇప్పటివరకు నేను ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశించిన ప్రతి పనిని తు.చ. తప్పకుండా పాటిస్తున్నాను అని వివరించారు. అధిష్టానం లక్ష్మణరేఖకు కట్టుబడి ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. సహాయ నిరాకరణ చేసేంత పెద్ద తప్పు నేనేమి చేయలేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మరో రెండున్నరేళు పూర్తిగా ఐదేళ్లు నేనే వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగుతానని ఘంటాపథంగా చెప్పారు. చిక్కుముడిగా మారిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ పదవి మార్పు వ్యవహారం. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమావేశమైన కౌన్సిలర్లు... మాట్లాడుతూ నేనే చైర్ పర్సన్ గా కొనసాగుతాను అంటూ ధీమా వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ పదవి మార్పుకు అగ్రిమెంట్లు చెల్లుబాటు కావు అని గుర్తు చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే గారికి తలనొప్పిగా మారిన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ వ్యవహారం. మంజుల మార్పు లో నెగ్గేది ఎవరో..వేచి చూద్దాం.

## బస్ చార్జీలు తగ్గించాలంటూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేతల్ల సతీష్



ఇబ్రహీంపట్నం జూన్ 12ప్రజాపాలన ప్రతినిధి :యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలు వెంటనే తగ్గించాలి చార్జీలు పెంచడం వల్ల విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం సాధారణంగా 120 రూపాయలు ఉన్న బస్సు 450 పెంచడం దుర్మార్గమైన చర్య ఇలాంటి చర్యలు మళ్లీ పెంచకుండా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన బస్ చార్జీలు బస్ వెంటనే తగ్గించాలి కాంగ్రెస్ అధ్యక్షుడు చేతల్ల సతీష్ తెలిపారు. రేపు కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం కోసం కసరత్తు చేస్తుంది దగ్గర ఉన్న రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేద ప్రజలకు అండగా నిలుస్తుందని దున్నేవాడిదే భూమి రేషన్ కార్డు వృద్ధాప్య పింఛన్లు డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చేతల్ల సతీష్ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం



మేడిపల్లి, జూన్12 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 1 లో ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో సి ఎస్ ఆర్ నిధులతో నిర్మాణమైన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి ఈనెల 17వ తేదీన ముఖ్యఅతిథిగా హాజరుకావాలని విద్యాశాఖ మంత్రి వర్యులు సబిత ఇంద్రారెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే ఆహ్వానించారు. అదేవిధంగా రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో డిగ్రీ కళాశాల ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, ఎం. డి రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పాషా కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



జనగామజిల్లా: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ ఎండీ. పాషా కుటుంబాన్నిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం ఉదయం వారి స్వగ్రామం అయిన జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి పాషా పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

# ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ: మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర

మధిర జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలంలో లో ఆదివారం నాడు పీపుల్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ప్రజల నుండి ప్రజా సమస్యలపై జరుగుతున్న పాదయాత్ర భట్టి విక్రమార్క మేము సైతం అంటూ పాదయాత్రకు సంఘీభావంగా ప్రజల నుండి మంచి స్పందన లభించింది ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ విలేకర్ల సమావేశంలో రైతు బంధు ఇంకెప్పుడు ఇస్తారుపెరిగిన సాగు పెట్టుబడికి ప్రోత్సాహం ఏదీ అమలుకాని రుణమాఫీ.వడ్డీ వ్యాపారులతో రైతులకు ఇబ్బందులుకాంట్రాక్టర్లకు కట్టబడుతున్న ఈజీఎన్ నిధులుపీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రభుత్వంపై సీఎల్పీ నేత పైర్రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించి వానాకాలం సీజన్



ప్రారంభం అయినప్పటికీ సాగు పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు జమ చేయలేదని, ఇంకెప్పుడు జమ చేస్తారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా పెంచిన ధరలతో ఇప్పటికే సాగు పెట్టుబడి పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం ఎర్రుపాలెం మండల కేంద్రం నుంచి కేశిరెడ్డిపల్లి క్రాస్ రోడ్ మీదుగా రేమిడిచర్ల, జమలాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క మాట్లాడారు. పెరిగిన డీజిల్ ధరల వల్ల రైతులకు వ్యవసాయం సాగు పెట్టుబడి పెరిగిందని, పంట రాబడి తగ్గిందని వివరించారు. పంట రుణాలు సమయానికి ఇవ్వకపోవడం తో పాటు అమలు కాని రుణ మాఫీతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోవడంతో పాటు ధాన్యం కొనుగోలు జాప్యం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతులను ఆదుకోవడం కోసం తక్షణమే ప్రభుత్వం రైతుబంధు డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడంతోపాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీజిల్, ఎరువుల ధరలు పెరిగినందున పెట్టుబడి సాయం కూడా పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూమి లేని రైతుకూలీలు జీవన స్థితి గతి గ్రామాల్లో దయనీయంగా మారిందని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి కూలీలకు ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి కాంట్రాక్టర్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. కూలీల కడుపు కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని లక్ష్యానికి తూట్లు పొడవకుండా వ్యవసాయ కూలీలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే విధంగా 100 రోజుల నుంచి 250 రోజుల పనిదినాలు ఈ పథకం ద్వారా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల రైతులతో పాటు రైతు కూలీలకు ఉపాధి కల్పించవచ్చాన్నారుఈ భగీరథ నీళు „ఎట్లా తాగాలి? కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు ఆవేదన'' పాదయాత్రలో భాగంగా ఎరుపాలెం మండల కేంద్రం నుంచి రేమిడిచర్ల గ్రామానికి వస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు గ్రామ శివారులో కలిసి వారు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య గురించి విన్నవించారు. కేసి రెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బోరుకు ఉన్న మంచి నీటి పైప్ లైన్ కలెక్షన్ తొలగించి మిషన్ భగీరథ కు ఇచ్చారని తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు పూర్తిగా కలుషితం గా రావడంతో తాగడానికి మంచినీళ్ల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని తమ ఆవేదనను విన్నవించారు. మిషన్ భగీరథ నీటిని వాటర్ బాటిల్ లో తీసుకువచ్చి చూపించారు. రంగు మారిన కలుషిత నీటిని చూసి చలించిన సీఎల్పీ నేత వెంటనే స్పందించారు. మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తులు చెబుతున్నట్లుగా బోరు వేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. సీఎల్పీ నేత సానుకూల స్పందనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కిషోర్ బండారు నరసింహారావు రామారావు బాలరాజు కృష్ణారావు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## బాసర సరస్వతీ క్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీ



నిర్మల్: బాసర సరస్వతీ క్షేత్రంలో భక్తుల రద్దీ పెరిగింది. తెలంగాణలో వివిధ జిల్లాల నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసం చేయిస్తారు. వరుసగా సెలవులు రావడం, రేపటి నుంచి విద్యా సంస్థలు పునఃప్రారంభం కానుండటంతో అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

## వైకుంఠధామాలకు మిషన్ భగీరథ నీరు అందించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో జూన్ 12 ప్రజా పాలన :వైకుంఠదామాలన్నింటికి పది రోజులలో మిషమ్ భగీరథ మంచి నీటి సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యక్రమం లోని కాన్ఫరెన్స్ హాలులో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఇంజనీరింగ్ అధికారులతో మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీకి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 566 వైకుంఠ దామాలలో ఇప్పటి వరకు 129 వైకుంఠ దామలకు మాత్రమే మిసన్ భగీరథ నీటి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. మిగిలిన 437 వైకుంఠ దామలకు వివిధ సమస్యల కారణంగా చేపట్టలేదన్నారు. ఇట్టి పనులను ఏలాంటి సాకులు చూపకుండా సర్పంచుల సహకారంతో పనులను వేగవంతం చేసి, అన్ని సమస్యలను అదిగమించి 10 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, ఏఇ లు ఇట్టి పనులలో ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమారి, డీపీవో మల్లారెడ్డి, మిషన్ భగీరథ ఇ ఇ బాబు శ్రీనివాస్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి వారిని అభినందించిన ఫారెస్ట్ అకాడమీ హైదరాబాద్



భద్రాద్రికొత్తగూడెం(ప్రజాపాలన బ్యూరో)ఫారెస్ట్ అకాడమీ హైదరాబాద్ వారు గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలను పరిశీలించి గత పుష్కర కాలంగా భద్రాచల పట్టణంలో ప్రధాన రహదారులలో మరియు వివిధ కాలనీలలో గ్రీన్ భద్రాద్రి వారు నాటి సంరక్షించిన మొక్కలు నేడు మహా వృక్షాలుగా మారాయి అని రహదారుల పక్కన నాటిన పూల చెట్లు ఆహ్లాదకరం గా బాటసారులను ఆకట్టుకునే విధంగా ఉన్నాయని,ఫారెస్ట్ అకాడమీ అధికారులు గ్రీన్ భద్రాద్రి టీం ని అభినందించారు.గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బోగాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం సుమారు 6000 మొక్కలు వివిధ కాలనీలలో నాటామని, నీడనిచ్చే మొక్కలతో పాటు పళ్ళ మొక్కలను కూడా నాటామని, అట్టి మొక్కలకు ట్రీ గార్డులు అమర్చి ఈ వేసవి కాలంలో ఉదయం సాయంత్రం మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించి అలాగే వాటికి కావాల్సిన సూక్ష్మ ఎరువులు అందించామని ఈ బృహత్తర కార్యక్రమంలో భద్రాచల పట్టణ పుర ప్రముఖులు,దాతలు,వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇతోధికంగా సహకరించారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి వాలీ, గ్రీన్ భద్రాద్రి ప్రధాన కార్యదర్శి పామరాజు తిరుమల రావు,కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి,గాదె మాధవ రెడ్డి,పి ఆర్ ఓ.కడాలి నాగరాజు,పార్క్ కృష్ణ, అన్నెం వెంకటేశ్వర రెడ్డి,రాసమల్ల రాము,ఆర్ కె నాయుడు,రాణి,ఫారెస్ట్ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేదు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## జర్నలిస్టుపై దాడి అప్రజాస్వామికం

**టి.యు.డబ్ల్యు.జే (ఐ.జే.యు)**



జగిత్యాల, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): గోదావరిఖని సీవీఆర్ జర్నలిస్ట్ కుమార్ పై దాడి అప్రజాస్వామికమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యుజే (ఐజేయు) జగిత్యాల జిల్లా శాఖ, జగిత్యాల ప్రెస్ క్లబ్ పక్షాన డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో గోదావరిఖనిలో సీవీఆర్ రిపోర్టర్ పై తెరాస కార్పొరేటర్ దాడిచేయడం దారుణమన్నారు. కేవలం రోడ్డుకు కారు అడ్డంగా ఉందన్న కోపంతో తెరాస కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య అతని అనుచరులు తాగిన మైకంలో సీవీఆర్ రిపోర్టడ×ర్ పై ఆకారణంగా దాడికి దిగారని టియుడబ్ల్యు జే ఐజేయు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, మోరపెల్లి ప్రదీప్, సీవీఆర్ రిపోర్టర్ లు గడ్డల హరికృష్ణ, లింగారెడ్డి, ఐజేయు జిల్లా శాఖ, జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యదర్శి గూడ మల్లారెడ్డి, ప్రెస్ క్లబ్ బాద్యులు, సభ్యులు అన్నారు. ఎవరు ఏమిచేయలేరన్న అహంకారంతో తెరాస కార్పొరేటర్ దాడికి దిగాడని ఇలాంటి చర్యను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని వారు కోరారు. ప్రభుత్వం ఇలాంటి దాడులకు దిగిన వారిపై కఠిన చర్యలకు ఆదేశిస్తూ మీడియా ప్రతినిధుల రక్షణకై కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరారు. ఇలాంటి దాడులు ఇకముందు జరుగకుండా ఉండాలంటే గట్టయ్య, అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఐజేయు, జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమం చేపట్టాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

## ప్రతిపక్షాలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు

**జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి: ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తారు అని ఎన్నికల ముందు వారు వేసే వేషాలు ప్రజలు నమ్మరని జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్య నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజల తలలో నాలుకలా మేదులుతాడని నిరంతరం నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే వారిని జనం నమ్ముతారని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల ముందు గుంపులుగా ప్రజల ముందుకు వచ్చి డ్రామాలు ఆడటం వెన్నతో పెట్టిన విద్య అని వారి నాటకాలను వినోదాత్మకంగా చూసే వివేకవంతులైన ప్రజలు వారిని ఎన్నికలలో తిరస్కరిస్తారని చెప్పారు. అభివృద్ధి అందాల గురించి మాట్లాడడం చేతగాక ఇతరులపై బురద జల్లడమే రాజకీయం ఉన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని వాస్తవాలను ప్రజలకు ఎక్కడికక్కడ వివరించాలని ఆయన సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం ప్రజలందరికీ చేరాయని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు టిఆర్ఎస్ వెంటే అడుగులు వేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో పల్లెలు పట్టణాలు సమాంతరంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ప్రజలతో మరింత మమేకం అయ్యేలా కార్యక్రమాలు రూపొందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, సత్తి వెంకట రమణారెడ్డి, డి సి సి ఎస్ వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, నోముల కృష్ణ గౌడ్, ఎంపీపీలు క్రుపేష్, నర్మదా, జెడ్పిటిసి చిన్నోళ్ళు జంగమ్మ, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, ఆదిభట్ల వైస్ చైర్మన్ కోరే కలమ్మ , వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు బుగ్గ రాములు, కర్నాటి రమేష్ గౌడ్, కిషన్ గౌడ్, చీరాల రమేష్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పుజంగయ్య, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా టెట్ పరీక్షలు ప్రశాంతం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో జూన్ 12 ప్రజాపాలన : జిల్లాలో 24 సెంటర్లలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల తెలియజేసినారు. ఆదివారం జిల్లా కలెక్టర్ నిఖిల జిల్లా కేంద్రంలోని సంఘం లక్ష్మి బాయి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టెట్ (టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ ) పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష జరుగుతున్న తీరును, హాజరు శాతం, కల్పించిన సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా వివరాలు, ఓ.ఎం.ఆర్. షీట్, పేపర్ కోడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష అనంతరం పత్రాలను బందోబస్తుతో తరలించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తంలో 5740 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, 5569 మంది హాజరైనారని, 171 మంది గైర్హాజరు అయినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రేణుకదేవి, జిల్లా రెవిన్యూ అధికారి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి కార్యక్రమంలో వార్డులను సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, జూన్ 12 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణములో 4 వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 14, 15, 16, 32 వార్డులలో వార్డులను సందర్శించి, పారిశుధ్య పనులనుపరిశీలించి, డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను స్వయంగా తీసి, పారిశుధ్య వాల్ పోస్టర్ ను అంటిస్తూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణాలకు అత్యధిక నిధులను కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు అని అన్నారు. అనంతరం హనుమాన్ వాడ చౌరస్తా లో స్థానిక ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసినారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ లు కూతురు పద్మ (శేకర్), తోట మల్లికార్జున్, కూతురు రాజేష్,కోరే గంగమల్లు, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## కొన్ని కుటుంబాలు

కళావతి తర్వాత పుట్టిన సత్తెమ్మను పైనే చెప్పినట్టు జగిత్యాలలోని సిరిపురం గంగాధర్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. తొలుత బూస గంగారాం కిరాణా షాపులో ఉన్న తర్వాత ఫ్రెండ్స్ కిరాణా షాపు పెట్టించి, పార్టనర్‌గా చేశారు. వీరబత్తిని రాజమల్లయ్య, గంగాధర్‌లకు ఆ షాపును స్వంతానికి ఇచ్చేశారు. ఆ తర్వాత గంగాధర్ చనిపోయాక వారి కొడుకులు తండ్రి స్థాపించిన గంగాధర్ కిరాణా జనరల్ స్టోర్, హోల్‌సేల్ కిరాణా షాపు నడిపిస్తున్నారు.

చిన్నమామ రాజమల్లయ్యగారి ఏడవ సంతానం రెండవ కొడుకు గంగాధర్‌కు రెండు పెళ్లిళ్లు అయ్యాయి. దేవాదాయ శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసి మధ్యలో వదిలేశారు. ఆయనకు ముగ్గురు సంతానం.

తడక కిషన్, శకుంతల దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ. త్రిమూర్తి, వర, నిఖిల్.

దాసరి శంకర్, కళావతి దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ. రమేష్, జ్యోతి, రాజు.

పెద్ద కొడుకు మిట్టపెల్లి రామచంద్రంను అందరు చందం, చంద్రం అని పిలిచేవారు. పద్మశాలి సేవాసంఘం అధ్యక్షులుగా పనిచేసిన జగిత్యాలకు చెందిన కస్తూరి (అంగట్లో) రాజనర్సయ్య బిడ్డ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. మిట్టపెల్లి గంగాధర్‌కు కోరుట్లకు చెందిన సరళతో వివాహం జరిగింది., రెండవ వివాహం పద్మ. దేవాదాయ శాఖలో కొంతకాలం పనిచేశాడు.

రాజమల్లయ్యగారి చిన్న కూతురు శాంత (గున్ని) ను దూస రంగయ్య, గంగక్క కొడుకు దూస రాజేశ్వర్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. వారికి ఇద్దరు కొడుకులు. వీరు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. రాజేశ్వర్ వేమలవాడ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్‌గా రిటైర్ అయ్యారు.

***దూస రంగయ్య గంగక్క కుటుంబం:***

దూస రంగయ్యగారికి మొత్తం ఏడుగురు సంతానం. మొదటి భార్య మొదటి సంతానం దూస లక్ష్మీరాజం, (లచ్చన్న) ఇరిగేషన్ శాఖలో పనిచేసి రిటైర్ అయ్యారు. రెండవ సంతానం సత్తెమ్మ. ఆ కాలంలో వైద్యం సరిగా లేక మేన సంబంధాలు, అవగాహనలో మార్పులు వంటి కారణాలవల్ల విడాకులు, బాలింతలు చనిపోవడం జరిగింది. మగవాళ్లు రెండవ పెళ్లి, మూడవ పెళ్లి కూడా చేసుకునేవారు. మహిళల్లో మాత్రం రెండవ పెళ్లి బాగా తక్కువ. చాలామంది ఒంటరి మహిళగానే జీవితాలు చాలించారు. అలా ఆ కాలంలో దూస రంగయ్య రెండవ పెళ్లి చేసుకున్నారు. రెండవ భార్య గంగమ్మను చేసుకున్న తర్వాత ఐదుగురు సంతానం. దూస సత్యనారాయణ, దూస సరోజన, దూస రాజేశ్వర్, దూస వీరేశం, దూస బుచ్చిరాజం, దూస గంగక్క మేనమామ సుప్రసిద్ధ హెడ్మాస్టర్. జి.ఆర్. నర్సయ్య. జి. ఆర్. నర్సయ్య మా ఇంటిపక్కనే ఉన్నప్పటికీ ధర్మపురిలో గంగక్క ఇంట్లో కిరాయికి ఉన్నప్పుడు మాటల సందర్భంలో ఆ విషయం తెలిసింది. చేనేత వృత్తి, చేనేత బట్టల వాడకం క్రమక్రమంగా తగ్గుతూ వస్తున్నది. మిల్లు బట్టలు, టెరిన్, పాలిస్టర్, ఉలెన్ తదితర కొత్తరకాల బట్టలు, కొత్త డిజైన్‌లు గ్రామాల్లోకి కూడా చొచ్చుకొని వచ్చాయి. 1949లో జగిత్యాలలో స్థాపించిన చేనేత సహకార సంఘం 70 ఏళ్ళు దాటిన ఐదారుగురు వృద్ధులు తప్ప మరెవరూ లేకుండ మూలకు పడింది. ఈ క్రమం 1970ల నాటికే మొదలైంది. ధర్మపురిలోని బుగ్గారం చేనేత సహకార సంఘం తాలూకు వస్త్ర విక్రయశాల, బట్టల ఉత్పత్తి మూలకు పడింది. ఆ కుటుంబాలన్నీ, చెల్లాచెదురయ్యాయి. నిజామాబాద్, ఆర్మూర్, నిర్మల్, కోరుట్ల, జగిత్యాల, మల్యాల, పూడూరు, కొడిమ్యాల, ధర్మపురి, వేములవాడ, సిరిసిల్ల దాకా బీడీ పరిశ్రమ విస్తరించడంతో కొంతకాలం మగవారికి, ఆ తర్వాత మహిళలకు గొప్ప ఆసరా అయింది. మిగతావాళ్లు తమ వీలును అనుసరించి, పెట్టుబడిని అనుసరించి కొత్త వృత్తుల్లోకి మారిపోతున్నారు. మా బావమరిది ఆనందం దేశాయ్ బీడీ కంపెనీలో బీడీ ప్యాకింగ్ చేస్తున్నాడు. కొందరు టేలా పెట్టి చాయ్ హోటల్ నడుపుకుంటున్నారు. నా క్లాస్‌మేట్ సీనియర్ అనుమాండ్ల సత్యనారాయణ సినిమా టాకీస్‌కు ఎదురుగా చాయ్ డబ్బా పెట్టుకున్నాడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## వైయస్సార్ షర్మిల పాదయాత్ర ప్రజల నుండి బ్రహ్మరథం



మధిర జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధి ఆదివారం నాడు మండలం పరిధిలో వైయస్సార్ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుంది నియోజకవర్గ ఇన్చార్జ్ దొంత మాల కిషోర్ కే కే డి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలో ఆనాడు రాజశేఖరరెడ్డి చేసిన అభివృద్ధి జరిగిందని ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మాత్రం చేయలేదని వారు తెలిపారు మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు నుండి షర్మిల మేము సైతం అంటూ మేము అండగా ఉంటామని పాదయాత్ర కి సంఘీభావం తెలిపారు అనంతరం మున్సిపాలిటీ పరిధి మడుపల్లి గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ రాబోయే కాలంలో రాజన్న ప్రభుత్వం రావాలని ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.ఉద్యమ కారుడు కదా అని రెండు సార్లు పాలన పెడితే వెన్నుపోటు పొడిచారుతెలంగాణ లో కేసీఆర్ మోసం చేయని వర్గం లేదు8 ఏళ్లుగా ఆడింది ఆటగా పాడింది పాటగాసాగుతుందిప్రశ్నించాల్సిన ప్రతిపక్షం మొద్దు నిద్ర పోతుందిప్రజల పక్షాన నిలబడేందుకు పార్టీ పెట్టాంనేను వైఎస్సార్ రక్తం.ఆశీర్వదిస్తే పెద్దాయన పేరు నిలబెడత ఆశీర్వదించండి.ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తా ఆరోగ్యశ్రీ బ్రహ్మండం గా అమలు చేస్తా పోడు భూములకు పట్టాలు ఇస్తాతెలంగాణ గడ్డ అభివృద్ధి కోసం నిలబడతఆలోచన చేసిమీకోసం బాగుపడే వారికి అవకాశం ఇవ్వండికేసీఆర్ చేతిలో ఈ సారి మళ్ళీ రాష్ట్రాన్ని పెడితే సర్వనాశనం చేస్తారుమీరు ఆశీర్వదించండి వైఎస్సార్ సంక్షేమ తెలంగాణ కు తీసుకు వద్దాం. ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోగి కార్చే కన్నీటి బొట్టు.సప్త సముద్రాలలోని నీటి కంటే విలువైనది: స్వామి వివేకానంద



మధిర జూన్ 13న ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు కూలీ,నాలి చేసుకొని జీవించక తప్పదు. మరి దీనికి తోడు వృద్ధాప్యం మీదపడటం అనుకోని పరిస్థితిలో కొందరు అనారోగ్యానికి గురికావటం దీని వలన జీవన యాత్ర కుంటుపడటం ఎటూతోచని కన్నీటి పర్యంతం అందుకే స్వామి వివేకానంద చెప్పారు రోగి కార్చే కన్నీటి బొట్టు సప్త సముద్రంలలోని నీటి కంటే విలువైనది అనిల్ దీనిని ఆదర్శ%శీ%గా తీసుకొని ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య తనకు కనిపించిన అనారోగ్య బాధితుల యెక్క భాదలను పంచుకొని మానవ సేవే భగవంతుడు సేవగా భావించి అనేక మంది దీర్ఘకాలిక రోగుల గురించి దాతలకు తెలియపరచి వారికి కావలిసిన సహాయం చేపిస్తున్నారు. ఈ సేవలో భాగంగా దెందుకూరు బీసీ కాలనీలో షుగర్ వ్యాదితో కుడి కాలు కోల్పోయిన ఒక నిరు పేద వృద్ధునికి నేనున్నా నీకేమి కాదని అదే గ్రామంలో మనసున్న దయాహృదయులు శ్రీ ఎడ్లపల్లి బాలకృష్ణ తనకు ఉన్నదానిలో సాటి మనిషికి సహాయం చేద్దాం అనే ఆలోచన తో ఒక నెలకు సరిపడ బియ్యం దాతృత్వంతో ఆదివారం ఉదయం లంకా కొండయ్య ద్వారా అందించినారు. ఈ విధంగా ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలి అని హృదయ పూర్వక అభినందనలు తెలిపినారు కొండయ్య.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన కార్యాలయమును ప్రారంభించిన కర్నాటి భాను



పాలేరు జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి :అజయతండ లో భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన కర్నాటి బానుప్రసాద్!! ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అజయతండ గ్రామంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన కార్యాలయమును ప్రారంభించిన సిపిఐ నేలకొండపల్లి మండల కార్యదర్శి కర్నాటి బానుప్రసాద్. ఈ సభకు కనకబండి శీతరాములు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా కర్నాటి బానుప్రసాద్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో భారత కమ్యూనిస్ట్ పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే గ్రామ పంచాయతి ఎన్నికలలో, ఎం పి టి సి,జడ్ పి టి సి ఎన్నికలలో అధిక సంఖ్యలో సీట్లు గెలిచేందుకు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఇంకా ఈ సభలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు,బాగం నరసింహారావు,మేకల పుల్లయ్య,పాల్తియా శ్రీను,రాయల మాధవరావు,కాశబోయిన అయోధ్య,తేజావత్ రూప్లా,తేజావత్ బాలాజి,సోమ్లి,బానోతు క్రిష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణమాచారి



ఇబ్రహీంపట్నం జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి :ఆదివారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి గారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది,అనంతరం కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు,అలాగే నియోజకవర్గంలో కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు జక్క రామ్ రెడ్డి, తెలుగు యువత భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు జక్కా కర్ణాకర్ రెడ్డి, తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి ఇందిరా, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కృష్ణ, వాణిజ్య విభాగం అధ్యక్షులు రామనాథం, మున్సిపాలిటీ అధ్యక్షులు రావుల వీరేశం, మజ్జిగ లక్ష్మారెడ్డి, బ్రహ్మచారి, మహేందర్, నక్క మహేందర్,రాజేష్ యాదవ్,బొమ్మకంటి అశోక్, రాందాస్, కాసోజు వీరాచారి, కప్పరి అంజయ్య,బిక్షపతి,శంకర్,యాదగిరి,వెంకటేష్, బద్రయ్య,కృష్ణవేణి,మల్లమ్మ,మహేష్ పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ జానపద సాంస్కృతిక కళా సంస్థ 20వ వార్షికోత్సవ ఉత్సవాలు



జన్నారం రూరల్, జున్ 12, ప్రజాపాలన: ఈ నెల ఇరువై అరు తేది న రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆదర్శ జానపద సాంస్కృతిక కళా సంస్థ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగం తెలిపారు., అదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ కళాప్రదర్శనానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళారూపాలలో నిష్ణాతులైన కళాకారులను నాటి రాజకీయ సినీ రంగ ప్రముఖులచే బహుమతులను సత్కరించడం జరుగుతుందని తెలిపారు., అదర్శ జానపద సాంస్కృతిక నిర్వహణ కళావైబవాన్ని చూడడానికి అనేకమంది రాష్ట్ర ప్రముఖులు పాల్గొననున్నారని అన్నారు. ఇందులో , గుస్సాడీ, దిమ్మిశా, కోలాటం, జానపద గీతాలు, యక్షగానం, తదితర కళాబృందాలు, ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ జిల్లా సమైక్య వై. ఉమామహే శ్వరరావు, వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్ ప్రకాష్, కళా బంధువులు మిక్కిలినేని రాజశేఖర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు..

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



మధిర జూన్ రూరల్ 13 ప్రజా పాలన ప్రతినిధి ఆదివారం నాడు మండలం కృష్ణాపురం గ్రామంలో ఆ గ్రామ శాఖ అధ్యక్షులు దేవభక్తిని వెంకట్ మరియు ఐ టి డి పి అధ్యక్షుడు అనుమోలు సతీష్ సమక్షంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగింది. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ సభ్యత్వం కొనసాగిస్తున్న సీనియర్ నాయకులు కర్నాటి లింగయ్య, ప్రతిరోజు సభ్యత్వం కావాలని కోరుతున్నారు అని వారి ఇంటికి వెళ్లగా ఎంతో ఆప్యాయతగా వారిరువురు సభ్యత్వం తీసుకున్నారని,తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు,మధిర పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, కృష్ణాపురం గ్రామ శాఖ కార్యదర్శి తాతిన రాంబాబు , కర్ణాటి జయప్రకాష్ , కర్నాటి వీరభద్ర రావు, చావా శ్రీనివాసరావు, చెరుకూరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు అందుబాటులో ఆధునిక పరికరాలు



మధిర జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధి ఆదివారం నాడు ప్రభుత్వ ఆస్పత్రిలోప్రారంభించిన స్టేమి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘు కిషోర్ మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈరోజు నుండి గుండెకు సంబంధించిన ఆధునిక పరికరాలు డీపీ బ్రా లేటర్, మల్టీ పారా మానిటర్ చిరంజీవి పంప్ ఈసీజీ మానిటర్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాల్సిన కోరారు.

## పల్లె ప్రగతి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నజడ్పీ చైర్మన్

మధిర రూరల్ జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి మండలంలో ఆదివారం నాడు పర్యటించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నాగవరప్పాడు, మర్లపాడు, సైదెల్లిపురం గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమాల్లో పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన లింగాల కమల్ రాజు .జడ్పీ నిధుల తో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. మాటూర్ గ్రామం వద్ద జరుగుతున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులు మరియు మిషన్ భగీరథ పనులను పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పలు గ్రామాల్లో పర్యటించారు అందులో భాగంగా నాగవరప్పాడు, మర్లపాడు, సైదెల్లిపురం గ్రామాల్లో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ముందుగా నాగవరప్పాడు గ్రామంలో జడ్పీ నిధుల నుండి మంజూరు అయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం మర్లపాడు గ్రామానికి చేరుకొని గ్రామంలో జడ్పీ నిధుల నుండి మంజూరు అయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలానే అక్కడ నుండి సైదెల్లిపురం గ్రామానికి చేరుకొని గ్రామంలో జరుగుతున్న పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అలానే మధిర మండలం మాటూర్ వద్ద జరుగుతున్న బ్రిడ్జ నిర్మాణ పనులను మరియు పగిలిన మిషన్ భగీరథ పైపు లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు , ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు , కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి , సర్పంచ్ లు వేమిరెడ్డి నాగిరెడ్డి , మోరుబోయిన నాగమణి , ఎంపీటీసీ తోక రాజరాజేశ్వరి , గ్రామ శాఖలు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోక సుబ్బారావు , రేగళ్ల శ్రీనివాస్ రెడ్డి , నాయకులు మోరుబోయిన ప్రసాద్ , ఉపసర్పంచ్ కోటేశ్వరరావు , కోటా తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనును పరామర్శించిన మట్టా దయానంద్..



తల్లాడ, జూన్ 12 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీకే న్యూస్ శ్రీనువసరావు తండ్రి ఇస్నేపల్లి కోటయ్య ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఆదివారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి శ్రీనును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, గణేశుల రవి, పొట్టేటి బ్రహ్మారెడ్డి, షేక్. యాకుబ్ పాషా ఉన్నారు.



# మెగాస్టార్ ఇంట్లో కమల్, సల్మాన్

మెగాస్టార్ చిరంజీవి ఇతర స్టార్స్ తో ఎలాంటి సాన్నిహిత్యంతో ఉంటాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలోని అగ్ర హీరోలు కూడా మెగాస్టార్ తో ఎంతో ఫ్రెండ్లీగా ఉంటారు. ఇక మెగాస్టార్ చిరంజీవి కి ఒక సినిమా నచ్చింది అంటే వెంటనే ఆ చిత్ర యూనిట్ సభ్యుల ను కూడా ప్రత్యేకంగా గౌరవిస్తూ ఉంటారు. రీసెంట్గా విక్రమ్ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకోవడంతో విశ్వనటుడు కమల్ హాసన్ ప్రత్యేకంగా తనదైన శైలిలో గౌరవించారు. అందుకు సంబంధించిన ఫోటోలను కూడా మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. గత రాత్రి కమల్ హాసన్ సల్మాన్ ఖాన్ మా ఇంటికి విచ్చేశారు అంటూ ఈ సందర్భంగా వారిని కలుసుకోవడం చాలా



ఆనందంగా ఉంది అని వివరణ ఇచ్చారు. ఇక విక్రమ్ సినిమా మంచి విజయాన్ని అందుకున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కమల్ హాసన్ తో పాటు బాలీవుడ్ నటుడు కమల్ హాసన్ కూడా రావడంతో మెగాస్టార్ ఆనందంతో ఇద్దరిని కూడా తనదైన శైలిలో రిసీవ్ చేసుకున్నారు. సినిమా అద్భుతంగా ఉంది అనే కమల్ హాసన్ కు ఇలాంటి విజయాలు మరెన్నో కలగాలని మరింత పవర్ఫుల్ గా కూడా ఉండాలి అని మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవితో కమల్ హాసన్ కి ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. మీరు గతంలో కొన్ని సినిమాలు కూడా కలిసి చేయాలని అనుకున్నారు. మధ్యలో అయితే తెలుగు లో కమల్ హాసన్ మెగాస్టార్ చిరంజీవి తో కలిసి నటించాలని ఉంది అని కూడా వివరణ ఇచ్చారు. ఇక మెగాస్టార్ పోస్ట్ చేసిన ఫోటోలు కమల్ హాసన్ సల్మాన్ ఖాన్ కూడా కనిపించడంతో పాండ్యా ఫోటో చూసినట్లుగా ఉంది అని ప్రేక్షకులు స్పందిస్తున్నారు. ఈ ముగ్గురి కలయికలో సినిమా వస్తే బాక్సాఫీస్ షేక్ అవుతుందని కూడా వారి ఆనందాన్ని షేర్ చేసుకుంటున్నారు. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి సల్మాన్ ఖాన్ గాడ్ ఫాదర్ సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఆ సినిమా కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలెంటెడ్ దర్శకుడికి నాని గ్రీన్ సిగ్నల్?



నేచురల్ స్టార్ నాని 'అంటే సుందరానికి' సినిమా రీసెంట్గా భారీ స్థాయిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఒక విధంగా ఈ సినిమాకు కొంత పాజిటివ్ టాక్ వచ్చినప్పటికీ కూడా బాక్సాఫీస్ వద్ద మాత్రం ఊహించని విధంగా కలెక్షన్స్ అందుకుంటోంది. అసలు నాని స్టార్ హీరోగా ఎదిగిన తర్వాత అత్యధిక తక్కువ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాగా 'అంటే సుందరానికి' నిలిచింది. అసలు ఈ రేంజ్ లో అతి తక్కువ ఓపెనింగ్స్ వస్తాయని ఎవరూ ఊహించలేదు. పైగా అంతకుముందు రోజే పవన్ కళ్యాణ్ సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ప్రత్యేక అతిథిగా వచ్చిన విషయం తెలిసిందే. అలాగే సినిమా ప్రమోషన్స్ కూడా బాగానే చేసినప్పటికీ కూడా ఏమాత్రం ఉపయోగపడలేదు. మొత్తానికి నాని నుంచి ఒక మంచి కామెడీ సినిమా అయితే వచ్చింది. ఇక ఆ తర్వాత ఎలాంటి సినిమాలు చేస్తాడు అనే విషయంలో కూడా అనేక రకాల కథనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం తన 29వ సినిమాను శ్రీకాంత్ అనే కొత్త దర్శకుడితో చేస్తున్న విషయం తెలిసిందే. దసరా అనే ఆ సినిమాలో నాని గతంలో ఎప్పుడూ లేని విధంగా సరికొత్త మాస్ లుక్ తో కనిపిస్తున్నాడు. ఇంకా సగానికి పైగా ఆ సినిమా షూటింగ్ అయితే పూర్తిచేయాల్సి ఉంది. ప్రస్తుతం నాని మరో కొత్త ప్రాజెక్ట్ చేసేందుకు ఓకే చర్చలు జరుపుతున్నట్లు కూడా తెలుస్తోంది. కేరాఫ్ కంచరపాలెం అనే సినిమాతో మంచి గుర్తింపును అందుకున్న వెంకటేష్ మహా ఇటీవల నానికి ఒక భిన్నమైన కథను చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ దర్శకుడు ఇంతకుముందు డైరెక్ట్ చేసిన ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య డైరెక్ట్ గా ఓటీటీ లోనే విడుదల అయింది. కానీ ఆ సినిమా అంతగా వర్కవుట్ కాలేదు. ఇక నానికి చెప్పిన స్టోరీ అయితే దాదాపు ఓకే అయ్యేలా ఉందని తెలుస్తోంది. ఇదివరకే కొన్ని కథలు చర్చల దశలో ఉన్నప్పటికీ నాని ఈ ప్రాజెక్టును తన 30 సినిమా చేయాలని ఆలోచిస్తున్నారట. ఇక దర్శకుడి తో మరోసారి ఫైనల్ స్క్రిప్టుపై కూడా చర్చలు జరిపే అవకాశం ఉంది. ఒకవేళ ఫైనల్ అయితే అఫీషియల్ అనౌన్స్మెంట్ కూడా ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## తెలుగులో సాలిడ్ మార్క్ కి చేరుకున్న "విక్రమ్" వసూళ్లు.?

లోక నాయకుడు కమల్ హాసన్ హీరోగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి అలాగే ఫహద్ ఫాజిల్ ఇంకా స్టార్ హీరో సూర్య లు కీలక పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం "విక్రమ్ హిట్ లిస్ట్". దర్శకుడు లోకేష్ కనగ్ రాజ్ తెరకెక్కించిన ఈ సాలిడ్ యాక్షన్ డ్రామా మన తెలుగులో కూడా భారీ హిట్ అయ్యింది. ఈ ఏడాదికి అయితే ఇప్పటి వరకు తమిళ్ నుంచి




తెలుగులోకి వచ్చిన చిత్రాల్లో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచి ఇంకా మంచి వసూళ్లను అందుకుంటూ దూసుకెళుతుంది. అయితే లేటెస్ట్ గా ఈ సినిమా తెలుగులో 25 కోట్ల గ్రాస్ సాలిడ్ మార్క్ ని క్రాస్ చేసినట్టుగా సినీ వర్గాలు చెబుతున్నాయి. చాలా కాలం తర్వాత కమల్ సినిమాకి మన తెలుగులో ఇదే అత్యధికం అని చెప్పాలి. మై ఫైనల్ రన్ లో అయితే ఈ చిత్రం ఎక్కడ ఆగుతుందో చూడాల్సిందే. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందించగా కమల్ మరియు మహేంద్రన్ లు నిర్మాణం వహించారు.

# పవన్ రహస్యంగా ఆ ప్రాజెక్ట్ ని సెట్ చేస్తున్నారా?

మొత్తానికి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మళీ ఫాంలోకి వచ్చేసారు. భీమ్లా నాయక్ సక్సెస్ తో పీకే ఇమేజ్ ఏం చెక్కు చెదర్లేదని క్లారిటీ వచ్చేసింది. వరుస ఫ్లాప్ ల నేపథ్యంలో పీకీ మార్కెట్ డౌన్ పాల్ లో ఉందన్న అపవాదను భీమ్లా నాయక్ తుడిచిపెట్టేసింది. దాదాపు నాలుగైదేళ్ల తర్వాత వచ్చిన అసలైన సక్సెస్ గా తెలుస్తోంది. వరుస రీమేక్ లు ..స్ట్రెయిట్ స్టోరీలు సైతం పీకేని కాస్త కిందా మీదా చేసినట్లు కనిపించినా భీమ్లా పంచ్ దెబ్బకి అన్ని సెట్ అయిపోయాయి. ప్రస్తుతం పీకే ఫుల్ జోష్ లో ఉన్నారు. అదే ఉత్సాహంలో ఆ మధ్య తమిళ చిత్రం వినోదయ సీతంని సైతం రీమేక్ చేస్తున్నారని పెద్ద ఎత్తున ప్రచారం సాగిన సంగతి తెలిసిందే. అందులో నటించి..దర్శకత్వం వహించిన సముద్ర ఖనిని పీకే దర్శకుడిగాను ఎంపిక చేసినట్లు మీడియా అంతకంతకు వేడెక్కించింది. కానీ అది ఎంతో కాలం కొనసాగలేదు. ఆ వేడి ఒక్కసారిగా చల్లబడింది. పీకే బిజీ షెడ్యూల్ సహా..2024 ఎన్నికలకు సమయం తక్కువ ఉండటంతో వినోదయ సీతంని లైట్ తీసుకున్నారనే ప్రచారం సాగింది. కానీ తాజా అప్ డేట్ మళ్లీ పీకే మనసు ఆ సినిమాని వదలడం లేదని సమాచారం. సినిమా కోసం పీకే 20 రోజులు కాల్షీట్లు కేటాయించారని.. రహస్యంగా రైట్స్ తీసుకుని ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలు పెట్టేసినట్లు వినిపిస్తుంది. మాతృకలో నటించిన తంబి రామయ్య పాత్రని మెగా మేనల్లుడు సాయి తేజ్ పీకే పవన్ కి ఆఫర్ చేసినట్లు వెలుగులోకి వస్తుంది. ఆ పాత్రకి హీరోయిన్ గా కృతిశెట్టిని గానీ..శ్రీలీలని గానీ తసుకోవాలన్న ఆలోచన సైతం ఉందిట. మరి ఇందులో నిజమెంతో తెలియదు గానీ..ప్రచారం మాత్రం తారెత్తి పోతుంది. ఓ సారి వాస్తవాన్ని



గ్రహిస్తే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా క్రిష్ దర్శకత్వంలో హరి హర వీరమల్లు తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఇప్పటి వరకూ పవన్ పూర్తి చేయలేకపోయారు. గ్యాప్ తీసుకుని షూటింగ్ కి హాజరవుతున్నారు. అటు హరీష్ శంకర్ ఇచ్చిన మాటని ఇంకా నిలబెట్టుకోలేదు. భవదీయుడు భగత్ సింగ్ ప్రాజెక్ట్ కమిట్ అయిన తర్వాత షూటింగ్ ప్రారంభించడానికే టైమ్ దొరకకుండా ఉంది. అలాంటి పవన్ ఇప్పుడు ఇంత బిజీ షెడ్యూల్ నడుమ ముందున్న వాటి సంగతి చూడకుండా కొత్త రీమేక్ జోలికి ఎందుకు వెళ్తారు? అన్న సందేహం రాక మానదు. అయితే కథ మరీ అంతంగా నచ్చితే చేసేదేం లేదు. వెనుక ముందవుతుంది..ముందు వెనుకవుతుంది. మరి అలాంటలి మిరాకిల్ ఏదైనా జరిగితేనే పీకే ముందువాటినికి వెనక్కి తొసి ముందుకెళ్తూ ఉండొచ్చు.

# చరణ్ పై మనసు పడ్డ అమెరికన్ ఎడిటర్

తెలుగు రాష్ట్రాల్లో ఎంత ఫాలోయింగ్ ఉన్నా అమెరికా లాంటి చోటా రికార్డులు బ్రేక్ చేస్తేనే ఆ స్టార్ కి ఉండే గుర్తింపు రెట్టింపు అయినట్టు. అమెరికా బాక్సాఫీస్ మరో నైజాంగా మారిన క్రమంలో అక్కడ పాపులారిటీ కోసం మన స్టార్లు ఎక్కడా తగ్గడం లేదు. అమెరికా బాక్సాఫీస్ ని ఉద్దేశించి కూడా కథల్ని ఎంపిక చేసుకుంటున్నారు. అయితే దర్శకధీరుడు రాజమౌళితో పని చేసే స్టార్లకు ఇలాంటి అవసరం ఉండదు. ఇప్పుడు రాజమౌళి మరో ఇద్దరు పాన్ ఇండియన్ స్టార్లను తయారు చేసారు. రామ్ చరణ్ .. తారక్ లకు హిందీ బెల్ట్ తో పాటు అమెరికాలోనూ ఫాలోయింగ్ పెంచడంలో అతడి సహకారం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా ఆర్.ఆర్.ఆర్ లో రామ్ చరణ్ ని పవర్ ఫుల్ కాప్ పాత్రలో ఆవిష్కరించిన తీరు నభూతోన భవిష్యతి అని చెప్పాలి. ఆ పాత్ర చరణ్ కి అమెరికాలో అసాధారణ



ఫాలోవర్స్ ని పెంచిం ది. అమెరికా లో ఆర్.ఆర్.ఆర్ కి గొప్ప ఆదరణ దక్కింది. అలాగే అక్కడ చరణ్ పాత్ర పొందుతున్న ప్రశంసలు నిజంగా అద్భుతమైనవి అనడంలో ఎలాంటి సందేహం లేదు. పాపులర్ మ్యాగజైన్ ఇన్ సైడర్ కరస్పాండెంట్ కిర్ స్టైన్ అకునా.. తాను రామ్ చరణ్ కి వీరాభిమానిని అయ్యానని ట్వీట్ చేసింది. అతను తన కొత్త క్రష్ అని ప్రకటించింది. తన టైమ్ లైన్ ను అనుసరిస్తూ అమెరికా నుండి చాలా మంది మహిళా ప్రేక్షకులు ప్రస్తుతం చరణ్ తమ సరికొత్త హృదయ స్పందన అని ట్వీట్ చేస్తున్నారు. అంతేకాదు.. ఆర్ఆర్ఆర్ నెట్ ఫ్లిక్స్ వెర్షన్ నుండి స్క్రీన్ షాట్ లను షేర్ చేస్తూ హార్ట్ ఈవెూజీలను షేర్ చేస్తున్నారు. రామ్ చరణ్ పోషించిన రామ్ పాత్ర అంత బాగా యుఎస్ మహిళలకు కనెక్టయ్యింది. ఈ పాత్రను రాజమౌళి డిజైన్ చేసిన విధానం అంత పవర్ ఫుల్ గా ఉంది. చరణ్ ఇంట్రడక్షన్ సీన్ కానీ.. సినిమా చివరి ఎపిసోడ్ లో యాక్షన్ దృశ్యాలు కానీ.. ప్రతిదీ ఆకట్టుకున్నాయి. ఈ అంశాలన్నీ రామ్ చరణ్ ను హాలీవుడ్ సెలబ్రిటీలలో ఫేవరెట్ గా మారుస్తున్నాయి. అయితే ఇదే అదనుగా అతడు హాలీవుడ్ మార్కెట్ పైనా దృష్టి సారించాలని సూచిస్తున్నారు కొందరు. ప్రపంచీకరణ నేపథ్యంలో మార్కెట్లో వస్తువును ఎక్కడైనా సులువుగా అమ్మేయొచ్చు. క్రేజ్ ఉండగానే అన్నిచోట్లా ఆర్జించాలి. దీనికోసం గేమ్ ని మార్చాలని సూచిస్తున్నారు. కానీ చరణ్ ఆ పని చేస్తారా? లేదూ నేను ఇంకా తెలుగు హీరోనే.. ఏదో ఇరుగు పొరుగు భాషల వరకే పరిమితం అని సరిపెట్టుకుంటాడా? గ్లోబల్ మార్కెట్లపై దృష్టి సారిస్తాడా? అన్నదానికి కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది. ఇక హాలీవుడ్ లో నటించాలంటే అక్కడా తనకు పీఆర్ బలంగా ఉండాలన్నది తెలిసిందే. అన్నట్టు హాలీవుడ్ తో బాగా కనెక్షన్ ఉన్న జంజీర్ సహనటి ప్రియాంక చోప్రా సాయం చరణ్ కోరితే బావుంటుందేమో?!

# "ఖైదీ 2" పై వైరల్ అవుతున్న ఇంట్రెస్టింగ్ వార్తలు.!

కోలీవుడ్ లో బిగ్గెస్ట్ హిట్స్ అయినటువంటి చిత్రాల్లో సైలెంట్ గా వచ్చి వైలెంట్ హిట్ అయ్యిన చిత్రం "ఖైదీ" కూడా ఒకటి. దర్శకుడు లోకేష్ కనగ్ రాజ్ మరియు హీరో కార్తీ ల కాంబోలో వచ్చిన ఈ చిత్రం తమిళ్ తో పాటు తెలుగులో కూడా భారీ హిట్ అయ్యింది. అయితే ఇప్పుడు లోకేష్ తెరకెక్కించిన మరో భారీ హిట్ "విక్రమ్" కి దీనికి లింక్ చేస్తూ చూపించడంతో ఆడియెన్స్ చాలా ఎగ్జైట్ అయ్యారు. దీనితో పాటుగా ఇప్పుడు విక్రమ్ 2 కన్నా ముందు ఖైదీ 2 పై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. మరి ఈ సినిమాపై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ వార్తలే వినిపిస్తున్నాయి. ఈ సినిమా అయితే ఫస్ట్ పార్ట్ కన్నా పదింతలు సాలిడ్ గా ఉంటుందట. అంతే కాకుండా దీనిని నెక్స్ట్ పాన్ ఇండియా లెవెల్ సినిమాగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. అంతే కాకుండా మాసివ్ గా ఈ ప్రాజెక్ట్ ఉంటుందని తెలుస్తుంది. బడ్జెట్ కూడా భారీ పెట్టనున్నట్టు టాక్. అలాగే ఈ చిత్రాన్ని లోకేష్ నెక్స్ట్ విజయ్ తో చేసే సినిమా అనంతరం స్టార్ట్ చేయనున్నాడట.





స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989